RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. : 7075458621

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :92 || హైదరాబాద్ || మంగళవారం, మే 07, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



## తెలంగాణ సెట్ 2024 నోటిఫికేషన్ విడుదల

- మే 14వ తేదీ నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభం
- ఆగస్టు 28 నుంచి 31వ తేదీ వరకు పరీక్షలు

హైదరాబాద్ మే 6 : తెలంగాణ సెట్ 2024 నోటిఫికేషన్ విడుదలైంది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించేందుకు ఈ పరీక్ష కోసం సోమవారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి నోటిఫికేషన్ ను విడుదల చేశారు.మే 14వ తేదీ నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభం కానున్నాయి. జూలై 2వ తేదీతో దరఖాస్తు గడువు ముగియనుంది. ఫైన్ తో జూలై 26వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆగస్టు 20వ తేదీ నుంచి సెట్ హాల్ టికెట్లు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఆగస్టు 28 నుంచి 31వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.కాగా, ఈ పరీక్షలో 2 పేపర్లు ఉంటాయి. పేపర్-1లో 50 ప్రశ్నలకు 100 మార్కులు.. పేపర్-2లో 100 ప్రశ్నలకు 200 మార్కులు ఉంటాయి. కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో 3 గంటల పాటు పరీక్ష నిర్వహించనున్నారు.

## రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలగిస్తాం

**: రాహుల్ గాంధీ**



భూపాల్ మే 6 : కుల ఆధారిత రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం గరిష్ఠ పరిమితిని తొలగించి దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు రిజర్వేషన్ల కోటాను కాంగ్రెస్ పెంచుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని రత్లాంలో ఒక ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని చెప్పారు. రాజ్యాంగాన్ని అంతం చేయాలని, మార్చాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆలోచిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. జల్(నీరు), జంగల్(అడవులు), జమీన్(భూమి)పై రాజ్యాంగం మీకు హక్కు ఇచ్చిందని, ఆ హక్కులను తొలగించాలని, సంపూర్ణ అధికారం తన వద్దనే ఉంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారని చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని రాహుల్ ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ కారణంగానే 400కి మించి సీట్లు కావాలంటూ బిజెపి నాయకులు నినాదాలు ఇస్తున్నారని, అయితే 400 మాట అటుంచి కనీసం 150 సీట్లు కూడా ఆ పార్టీకి రావని ఆయన జోస్యం చెప్పారు. రిజర్వేషన్లు తొలగిస్తామని వారు అంటున్నారని, కాని 50 శాతానికి మించి మీకు రిజర్వేషన్లు పెంచుతామని తాను ఈ వేదిక నుంచి హామీ ఇస్తున్నానని రాహుల్ తెలిపారు. పేదలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలకు అవసరమైన మేరకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆదివాసీలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన వార్తలను మీడియా చూపించదని ఆయన ఆరోపించారు. మీ పిల్లలను అత్యాచారం చేస్తారు..మీ భూమిని లాక్కుంటారు..కాని మీడియా ఈ వార్తలను రాయదు.

ఇందుకు కారణం ఉంది. ఈ మీడియా కంపెనీలలో ఆదివాసీలు లేరు అని రాహుల్ ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వాన్ని 90 మంది బ్యూరోక్రాట్లు నడుపుతున్నారని ఆయన చెప్పారు. బడ్జెట్‌లను వారే పంపిణీ చేస్తారు. 90 మందిలో ఒకరే ఆదివాసీ. ముగ్గురు వెనుకబడిన తరగతులకు చెందిన వారు.దళిత వర్గాలకు చెందిన వారు ముగ్గురు. మీకు చెందిన వారు మీడియాలో కాని కార్పొరేట్ ప్రపంచంలో కాని లేరు. దీన్ని మార్చాలని మేము భావిస్తున్నాము. అందుకే కులగణన, ఆర్థిక సర్వే జరిపించాలని నిర్ణయించుకున్నాము అని రాహుల్ తెలిపారు. రైతులకు వారి పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, రుణ మాఫీ చేస్తామని ఆయన వాగ్దానం చేశారు. తాము ఇస్తున్న హామీలు ఇవేనని, వీటితో మీ జీవితాలు మార్చివేస్తామని ఆయన ప్రకటించారు.

లోక్‌సభ ఎన్నికల నాలుగవ దశలో మే 13న రత్లాంలో పోలింగ్ జరగనున్నది. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి కాంతిలాల్ భూరియా పోటీ చేస్తుండగా బిజెపి తరఫున అనితా నగర్ సింగ్ చౌహాన్ పోటీ చేస్తున్నారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో ఎంఎల్‌సి కవితకు మళ్లీ చుక్కెదురు

### బెయిల్ నిరాకరించిన స్పెషల్ కోర్టు



న్యూ ఢిల్లీ మే 6 : ఢిల్లీ లిక్కర్ కేసులో ఎంఎల్‌సి కవితకు చుక్కెదురైంది. కవితకు స్పెషల్ కోర్టు బెయిల్ నిరాకరించింది. ఇడి, సిబిఐ కేసుల్లో కవిత బెయిల్ పిటిషన్లను కోర్టు తిరస్కరించింది. గత నెలలో రెండు పిటిషన్లపై కోర్టు విచారణ జరిపింది.

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవితను ఇడి అధికారులు మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి విదితమే. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న ఆమె, తనకు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా రౌస్ అవెన్యూ కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కవితతో పాటు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, అనేక మంది మద్యం వ్యాపారస్తులు అరెస్టయ్యారు. అరవింద్ కేజ్రీవాల్ మార్చి 21న అరెస్టయ్యారు. ఆయన బెయిల్ కోసం అర్జీ పెట్టుకోగా ఢిల్లీ హైకోర్టు ఏప్రిల్ 9న కొట్టేసింది. లోక్ సభ ఎన్నికల వేళ తనపై రాజకీయ కక్ష సాధిస్తున్నారన్న ఆయన వాదనను కోర్టు తిరస్కరించింది. అయితే శుక్రవారం సుప్రీం కోర్టు కేజ్రీవాల్ వినతి విషయంలో స్పందించింది. ఆయన తాత్కాలిక బెయిల్ వాదనలను మే 7న పరిశీలిస్తామని తెలిపింది.

## భారత మహిళలకు మరో విజయం



హైదరాబాద్,మే 06 : బంగ్లాదేశ్‌తో సోమవారం జరిగిన నాలుగో టి20 భారత మహిళా క్రికెట్ టీమ్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 56 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా 40 ఆధిక్యాన్ని దక్కించుకుంది. వర్షం వల్ల మ్యాచ్‌ను 14 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 14 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 14 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 68 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. భారత బౌలర్లు ఆరంభం నుంచే అద్భుత బౌలింగ్‌ను కనబరిచారు. కచ్చితమైన లైన్ అండ్ లెన్త్‌తో బౌలింగ్ చేస్తూ ఆతిథ్య జట్టు బ్యాటర్లను కట్టడి చేశారు. భారత బౌలర్ల ధాటికి బంగ్లా బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాట్‌ను ఝులిపించలేక పోయారు. పూజా వస్త్రాకర్, దీప్తి శర్మ, రాధా యాదవ్, శోభన, టిటాస్ సాధులు పొదుపుగా బౌలింగ్ చేశారు.దీంతో బంగ్లాదేశ్ స్కోరు 68 పరుగులకే పరిమితమైంది. భారత బౌలర్లలో శోభన, దీప్తి శర్మ రెండేసి వికెట్లను పడగొట్టారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్‌ను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఆదుకుంది. ప్రత్యర్థి జట్టు బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న హర్మన్‌ప్రీత్ 26 బంతుల్లో ఐదు ఫోర్లతో 39 పరుగులు చేసింది. వికెట్ కీపర్ రిచా ఘోష్ 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 24 పరుగులు సాధించింది. ఓపెనర్ స్మృతి మంధాన (22), హేమలత (22) తమవంతు పాత్ర పోషించారు. బంగ్లా బౌలర్లలో మారుఫ అక్తర్, రాబియా ఖాన్ రెండేసి వికెట్లను పడగొట్టారు. కాగా, ఈ సిరీస్‌లో భారత్‌కు ఇది వరుసగా నాలుగో విజయం కావడం విశేషం. వరుస విజయాలు సాధించిన భారత్ సిరీస్‌లో 40 ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య ఐదో, చివరి టి20 గురువారం జరుగుతుంది.




## ఎక్స్‌ప్రెస్ మంత్లీ సీజన్ టికెట్ పాసుదారులకు టిఎస్ ఆర్టీసి శుభవార్త

హైదరాబాద్ మే 6 : ఎక్స్ ప్రెస్ మంత్లీ సీజన్ టికెట్ పాసుదారులకు టిఎస్ ఆర్టీసి శుభవార్త తెలిపింది. ఈ పాస్ ఉన్న వారు ఇప్పటి వరకు కేవలం ఎక్స్ ప్రెస్, ఆర్డీనరి బస్సుల్లో మాత్రమే ప్రయాణించడానికి వీలుండేది. తాజాగా ఈ పాస్ కలిగి ఉన్న వారు డీలక్స్ బస్సుల్లోనూ ప్రయాణించే వెసులుబాటును టిఎస్ ఆర్టీసి కల్పించింది. రూ.20 కాంబినేషన్ టికెట్ తీసుకొని డీలక్స్ బస్సుల్లో వారు ప్రయాణించవచ్చు. ఎక్స్ ప్రెస్ పాసుదారులకు మాత్రమే ఈ సదుపాయం వర్తిస్తుందని ఆర్టీసి ఎండి సజ్జనార్ ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా తెలిపారు.కాగా ఈ కాంబినేషన్ టికెట్ సదుపాయాన్ని వినియోగించుకొని డీలక్స్ బస్సుల్లో ప్రయాణించాలని ఆయన సూచించారు. 100 కిలోమీటర్ల పరిధిలో జారీ చేసే ఈ పాస్ కావాలనుకునే వారు టిఎస్ ఆర్టీసికి చెందిన స్థానిక బస్‌పాస్ కౌంటర్లను సంప్రదించాలని ఎండి సూచించారు. తాజా నిర్ణయంతో నెల పాసు వాడే వారికి భారీ ఉపశమనం కలిగినట్లైంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫ్రీ బస్ వల్ల ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో నిలబడటానికి కూడా చోటు దొరకడం లేదు.

## 9 జిల్లా జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

### 14 నుంచి దరఖాస్తుల స్వీకరణ




హైదరాబాద్,మే 06 : ఎంట్రీ లెవల్ జిల్లా జడ్జీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. 9 పోస్టులు భర్తీకి ఈ నెల14వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తులను 14 మే నుంచి 13వ తేదీ జూన్ వరకు స్వీకరిస్తారు. ఈ పోస్టుల భర్తీకి 2024 ఆగస్టు 24,25 తేదీలలో రాత పరీక్షలు నిర్వహించాలని టెంటేటీవ్‌గా నిర్ణయించారు. ఈ 9 పోస్టులను ఈ డబ్ల్యు ఎస్ కోటాలో 1ఉమెన్ , బీసీ ఏ 1, బీసీ బీ1, బీసీ సీ1, బీసీ డీ ఉమెన్1, బీసీ ఇ ఉమెన్1, ఎస్సీ 2లో ఒకటి ఉమెన్, ఎస్టీ 1 ఇలా మొత్తం తొమ్మిది పోస్టులను భర్తీ చేస్తారు. ఇందులో నాలుగు పోస్టులను ఉమెన్‌కు రిజర్వ్ చేశారు. ఈ పోస్టుల భర్తీకి చెందిన పూర్తి వివరాలు http;// tshc.gov.in లో పొందు పరిచారు.

## జార్ఖండ్ మంత్రి కార్యదర్శి నౌకరు గదిలో లెక్కల్లో చూపని నోట్ల కట్టలు



న్యూఢిల్లీ మే 6 : జార్ఖండ్ మంత్రి కార్యదర్శికి చెందిన నౌకరు గదిలో లెక్కల్లో చూపని కరెన్సీ నోట్ల గుట్టను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అధికారులు సోమవారం స్వాధీపం చేసుకున్నారు. నౌకరు గదిలో నుంచి పెద్ద పెద్ద సంచుల్లో నోట్ల కట్టలను ఇడి అధికారులు బయటకు తీసుకువస్తున్న వీడియోలు, ఫోటోలు వర్గాలు షేర్ చేశాయి. అందులో కేంద్ర భద్రతా సిబ్బందిని కూడా చూడవచ్చు. జార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆలంగిర్ ఆలం వ్యక్తిగత కార్యదర్శి సంజీవ్ లాల్ వద్ద పనిచేసే నౌకరు చెందిన గదిగా అధికార వర్గాలు తెలిపాయి.స్వాధీనం చేసుకున్న నోట్ల కట్టల విలువ కచ్చితంగా ఎంత ఉందన్న విషయం అధికారికంగా తెలియరానప్పటికీ రూ. 20 కోట నుంచి రూ. 30 కోట్లు ఉండవచ్చని వర్గాలు తెలిపాయి. డబ్బంతా చాలా వరకు రూ. 500 నోట్ల రూపంలో ఉందని, కొంత మొత్తంలో బంగారు నగలు కూడా స్వాధీనం చేసుకున్నారని వారు చెప్పారు. కాంగ్రెస్ నాయకుడైన ఆలం(70) పాకూర్ స్థానం నుంచి జార?ండ్ అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ చీఫ్ ఇంజనీర్ వీరేంద్ర కుమార్ రామ్‌పై నమోదైన మనీ లాండరింగ్ కేసుకు సంబంధించి ఈ సోదాలు జరిగాయి.మాజీ చీఫ్ ఇంజనీర్ రామ్ గత ఏడాది అరెస్టు అయ్యారు. రాంచిలోని గ్రామీణ పనుల శాఖలో చీఫ్ ఇంజనీర్‌గా పనిచేసిన రామ్ కాంట్రాక్టులు కేటాయించినందుకు ప్రతిఫలంగా కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ల రూపంలో భారీ ఎత్తున వసూలు చేశారు. ఆయనకు చెందిన రూ. 39 కోట్ల ఆస్తులను జప్తు చేసుకున్నట్లు గత ఏడాది ఏప్రిల్‌లో ఇడి ఒక ప్రకటనలో తెలిపింది. అక్రమంగా సంపాదించిన సొమ్ముతో రామ్, ఆయన కుటుంబ సభ్యులు విలాసవంతమైన జీవితం గడిపారని ఇడి తెలిపింది. జార?ండ్ ఎసిబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామ్‌పై ఇడి దాడి చేసింది.

## నిప్పుల కొలిమి..

### 26 ప్రాంతాల్లో 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

### జగిత్యాల జిల్లా అల్లీపూర్‌లో 46.8 డిగ్రీలు



హైదరాబాద్,మే 06 తెలంగాణపై సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రాష్ట్రమంతా నిప్పుల కొలిమిలా మారింది. రాష్ట్రమంతటా 40 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే వేడి గాలులు వీస్తున్నాయి. వేడి గాలులు రాత్రి పూట కూడా వీస్తున్నాయి. సోమవారం రాష్ట్రంలోని సిద్దిపేట, వికారాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాల్ పల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కరీంనగర్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజిగిరి, నాగర్ కర్నూల్, నిర్మల్, పెద్దపల్లి, సంగారెడ్డి జిల్లాల్లోని 43 ప్రాంతాల్లో వడగాలులు వీచినట్లు టీస్ డీపీ ఎస్ వెల్లడించింది.

**Lost of Document**

I have lost my passport Name: SEELAM ARAVIND REDDY S/O SEELAM VENKATESHWAR REDDY, Passport No. V3766736 on 06-05-2024. If found please contact: 7989770258

## సంపాదకీయం

### జనిర్దిష్ట కార్యాచరణకు నాంది కమ్యూనిజం

కమ్యూనిస్టు విప్లవం గురించి పాలక వర్గాలను భయపడనివ్వండి. కార్మికవర్గానికి వారి సంకెళ్లు తప్ప పోయేదేమీ లేదు. వారు గెలుచుకొనేందుకు తమదైన ప్రపంచం ఉంది. అన్ని దేశాల కార్మికులూ ఐక్యం కండి అన్న పిలుపు గురించి తెలిసిందే. సరిగ్గా 175సంవత్సరాల క్రితం 1848 ఫిబ్రవరి 21న తొలిసారిగా ముద్రితమైన కమ్యూనిస్టు ప్రణాళికలో కారల్ మార్క్స్–ఫెడరిక్ ఎంగెల్స్ రాశారు. పైకి ఎవరెన్ని చెప్పినా, మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా ఇప్పటికీ ఆ ప్రణాళిక పాలకవర్గాలను భయపెడుతూనే ఉంది. ఫిబ్రవరి 21 రెడ్ బుక్స్ డే రోజున ప్రపంచమంతటా కార్మికవర్గం దాన్ని పఠించింది. ప్రపంచ చరిత్రలో ఏ గ్రంధాన్ని ఇలా చదివి, చర్చించి ఉండరు. కమ్యూనిస్టు ప్రణాళిక ప్రచురణకు ముందు ప్రజాస్వామ్యం, విముక్తి కోసం అనేక పోరాటాలు, విప్లవాలు జరిగాయి. అప్పటివరకు జరిగింది ఒక ఎత్తుకాగా వాటికి ఒక దశ, దిశ నిర్దేశం చేస్తూ నిర్దిష్ట కార్యాచరణకు నాంది పలికింది కమ్యూనిస్టు ప్రణాళిక. అమెరికాలోని సెంటినల్ రికార్డ్ అనే వెబ్ పత్రిక మే ఎనిమిదవ తేదీన కమ్యూనిజం విజయం అనే శీర్షికతో బ్రాడ్లే గిట్జ్ అనే విశ్లేషకుడు రాసిన అంశాన్ని ప్రచురించింది. అదేమీ సానుకూల వైఖరితో చేసిన పరిశీలన కాదు. పేరులో ఏమున్నది పెన్నిధి అన్నట్లుగా పదాలను, వాటికి అర్ధాలను ఎటుతిప్పి ఎటు చెప్పినా చివరికి కమూనిస్టులు చెప్పిన దాన్నే చెబుతున్నారుగా అని ఉక్రోషంతో పెట్టిన శీర్షిక అనిపించింది. భిన్నత్వం, న్యాయం లేదా ధర్మం, అంతర్గహణం (డిఇఐ) అని బైడెన్ ప్రభుత్వం, విశ్వవిద్యాలయాల్లో ఏమి బోధించినప్పటికీ వెనుక ద్వారం నుంచి కమ్యూనిస్టు భావజాలాన్ని ప్రవేశపెట్టినట్లే. సమానత్వం అన్నది న్యాయం నుంచి పుట్టిందే. గత రెండువందల సంవత్సరాలు అంతకు ముందు నుంచి అమెరికాలో చెబుతున్న హక్కుల సమానత్వానికి కారల్ మార్క్స్, లెనిన్, ఇతర కమ్యూనిస్టు సిద్ధాంతవేత్తలు చెప్పిన పర్యవసానం లేదా ఫలితాల సమానత్వానికి వైరుధ్యం ఉంది. అని ఆ విశ్లేషణలో పేర్కొన్నారు. మన దేశంలో దున్నేవాడికే భూమి అన్న నినాదం ఇచ్చారు కమ్యూనిస్టులు. దున్నగలిగేవాడికే భూమి అన్నది తమ వైఖరని భూసమస్య ప్రధాన చర్చగా ఉన్నప్పుడు బీజేపీ నేతలు చేప్పేవారు. సోషలిజం, తరువాత కమ్యూనిజం తమ అంతిమ లక్ష్యమని కమ్యూస్టులు చెప్పే సంగతి తెలిసిందే. జనం ఈ నినాదాల పట్ల ఆకర్షితులవటాన్ని గమనించి తామే సోషలిజాన్ని తీసుకువస్తామని కాంగ్రెస్ పార్టీ ఆవడి ఏఐసిసి సమావేశంలో తీర్మానించింది. బీజేపీ కూడా ఆ నినాద ప్రభావాన్ని తప్పించుకోలేక తాము గాంధేయ సోషలిజం తెస్తామని చెప్పింది. అదే మాదిరి భూ పోరాటాలు అవసరం లేకుండా భూ సంస్కరణలను తామే అమలు జరుపుతామని, భూమిని పంచుతామని కాంగ్రెస్ బూటకపు సంస్కరణలకు తెరతీసింది. ఇప్పుడు కమ్యూనిస్టులు తప్ప మిగతా పార్టీలేవి భూ సమస్య గురించి మాట్లాడటం లేదు. సోషలిస్టు నినాదం జనాన్ని ఆకర్షించిన కారణంగానే ఐరోపాలోని పెట్టుబడిదారీ దేశాల్లో సంక్షేమ పథకాలు, సబ్సిడీల వంటి చర్యలతో అక్కడి పాలకవర్గాలు కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టేందుకు చూశారు. తరువాత అనేక దేశాల్లో వాటిని అమలు జరపాల్సి వచ్చింది. చివరికి నరేంద్రమోడీ ముందుకు తెచ్చిన అచ్చేదిన్ నినాదం కూడా అలాంటిదే. అసమానతలు పెరిగి జనజీవనం దిగజారుతున్న క్రమంలో మంచి రోజులు తెస్తానంటే తప్ప బీజేపీ చెప్పే మత సిద్ధాంతాలకు ఓట్లు రాలవని తెలిసే జనాన్ని వంచించేందుకు ఇలాంటి నినాదాలను ముందుకు తెస్తున్నారు. రాజకీయాలకు తోడు జనాన్ని చీల్చేందుకు, మత్తులో ముంచి వర్గ దృక్పథం వైపు చూడకుండా చూసేందుకు మతాన్ని ముందుకు తెస్తున్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక, సిద్ధాంతాల మీద గందరగోళం సృష్టించే, తప్పుదారి పట్టించే ఎత్తుగడలతో నిరంతరం వక్రీకరణ దాడి జరుగుతూనే ఉంది. అమెరికాలో న్యూయార్క్, లాస్‌ఏంజల్స్ తరువాత మూడో పెద్ద నగరమైన చికాగో మేయర్‌గా పురోగామివాది బ్రాండన్ జాన్సన్ ఏప్రిల్ నాలుగవ తేదీన ఎన్నికయ్యాడు. చికాగో టీచర్స్ యూనియన్, కార్మిక నేతగా పని చేస్తున్నారు. మే పదిహేనవ తేదీన ప్రమాణ స్వీకారం చేశాడు. యాభై మంది కౌన్సిలర్లలో నగర చరిత్రలో పురోగామి వాదులు ఎక్కువగా ఎన్నికైన సందర్భమిదే. నిబంధనల ప్రకారం నగర పోలీసు కమిషనర్ పదవికి నగరంలోని 22 పోలీసు డివిజన్ల నుంచి వివిధ సామాజిక తరగతుల సమూహాల నుంచి ఎన్నికైన 60మంది కమిటి ముగ్గురు అధికారుల పేర్లను ఎంపిక చేసి సిఫార్సు చేస్తే వారిలో ఒకరిని మేయర్ ఎంపిక చేస్తారు. పోలీసు విభాగాన్ని కూడా ప్రజాస్వామ్యపద్ధతుల్లో పనిచేసేట్లు చూస్తున్నారు. వచ్చే ఏడాది పాఠశాలల కమిటీలను కూడా ఎన్నికల ద్వారా నింపుతారు. ప్రజా ఉద్యమాల ప్రభావం, ప్రజానుకూల రాజకీయాలు, ఎన్నికల పట్ల పౌరుల ఉత్సాహంతో చికాగో నగరం మరింత ప్రజాస్వామిక వాతావరణంలో పురోగమించనుంది. ఇటీవలి కాలంలో అనేక నగరాలలో పురోగామి శక్తులు మేయర్లుగా ఎన్నిక అవుతున్నారు. వారంతా ప్రజా ఉద్యమాలలో పని చేసి ప్రజాదరణ పొందిన వారే. చికాగోలో గతంలో అధికారంలో ఉన్న వారు అనుసరించిన విధానాల ఫలితంగా ధనికులకు మెరుగైన వసతులు, కార్మికులకు దుర్భరపరిస్థితులు, అవినీతి, అక్రమాలు, నేరాలతో జనం విసిగిపోయారు. కేంద్రం, రాష్ట్రాల నుంచి నిధులను రాబట్టి నగర జీవనాన్ని మెరుగుపరచాలన్న ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబంగా ఎన్నికల్లో పురోగామి శక్తులు నెగ్గారు. నగరంలోని 50వార్డులకు గాను జాన్సన్ మద్దతుదారులు 29మంది గెలిచారు. ఆఫ్రికన్–అమెరికన్ ఓటర్లలో 80శాతం, తెల్లవారిలో 39, లాటినోలలో 49శాతం మంది వారికి ఓటు వేశారు. ఇటీవలి కాలంలో ఆసియన్–అమెరికన్ జనాభా కూడా పెరుగుతోంది. ఎన్నికైన వారిలో ఆరుగురు డెమోక్రటిక్ సోషలిస్టులు కూడా ఉన్నారు. వారి నేత బెర్నీ శాండర్స్ రెండు సార్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఏప్రిల్ 23వ తేదీన ఐరోపా దేశమైన ఆస్ట్రియాలోని సాల్జ్‌బర్గ్ రాష్ట్ర ఎన్నికల్లో కమ్యూనిస్టులు(కెపిఓ) 11.7శాతం ఓట్లు సంపాదించారు. ఐదు సంవత్సరాల క్రితం వారికి వచ్చిన ఓట్లు కేవలం 0.4శాతమే. మితవాదానికి కేంద్రంగా ఉన్న ఇక్కడ ఇన్ని ఓట్లు రావటం పరిశీలకులను ఆశ్చర్యపరిచింది. కెపిఓ ప్లస్ పేరుతో స్వతంత్రులను కూడా కలుపుకొని ఒక మ్యూజియంలో గైడ్‌గా పని చేస్తున్న 34 సంవత్సరాల కె మైఖేల్ డంకల్ అనే కార్మికుడి నేతృత్వంలో పార్టీ పోటీ చేసింది. మొదటి స్థానంలో ఉన్న పార్టీకి 30, రెండో స్థానంలో ఉన్న పార్టీకి 25శాతం చొప్పున వచ్చాయి. డంకల్ గతంలో గ్రీన్స్ పార్టీలో పని చేశాడు. వర్గ రాజకీయాలను అనుసరించటం లేదని, పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కూడా లేదని 2017లో రాజీనామా చేసి కమ్యూనిస్టులతో కలిశాడు. తరువాత 2019లో స్లాజ్‌బర్గ్ నగర ఎన్నికల్లో కౌన్సిలర్‌గా గెలిచాడు. కమ్యూనిస్టు పార్టీ ఓట్లు అంతకు ముందున్న 1.19 నుంచి 21.5శాతానికి పెరిగాయి. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో ఆస్ట్రియాలో నాలుగో పెద్ద నగరమైన ఈ నగరమేయర్‌గా ఒక కమ్యూనిస్టు ఉండబోతున్నట్లు విశ్లేషణలు వెలువడ్డాయి. దేశమంతటా పార్టీ ఓటింగ్ 2019లో ఒకటి నుంచి ఏడు శాతానికి పెరగ్గా 1959 తరువాత 2024 ఎన్నికల్లో తొలిసారిగా పార్లమెంటులో కూడా ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంది. ఇళ్ల సమస్య, అద్దెలు, ఇంధన ధరల పెరుగుదల వంటి రోజువారీ కార్మికుల సమస్యల మీద కేంద్రీకరించి పార్టీ ప్రజల అభిమానం పొందింది. అధికార కూటమి జనం నుంచి దూరమైంది. 2021లో జరిగిన ఎన్నికల్లో దేశంలో రెండో పెద్ద నగరమైన గ్రాజ్ మేయర్‌గా కమ్యూనిస్టు ఎన్నికయ్యాడు. గ్రీసులో జరిగిన విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష భావజాలం కలిగిన వారు 35శాతం ఓట్లు తెచ్చుకున్నారు. వరుసగా రెండవ ఏడాది ఈ ఆదరణ లభించింది. ఈ వీధులు ఎవరివి? మావే, ఈ భూములు ఎవరికి, స్థానికులం మావే, వేరే వారికి అప్పగించటాన్ని అంగీకరించం అంటూ అమెరికాలోని మినియాపోలీస్‌లో జరిపిన ప్రదర్శనల్లో స్థానికులు కమ్యూనిస్టు, సోషలిస్టు పతాకాలను చేబూని నినదించారు. పురోగామి శక్తులు ఎన్నికల పోరాటాలతో పాటు ప్రజా ఉద్యమాల్లోనూ ముందుంటున్నారు. లాటిన్ అమెరికాలో రాగల ముప్పును గురించి కూడా హెచ్చరిస్తున్నారు. తమ దేశ ప్రజాస్వామ్య భవిష్యత్ ప్రమాదంలో పడిందని చిలీ కమ్యూనిస్టు పార్టీ హెచ్చరించింది. దేశ నూతన రాజ్యాంగ రచనకు ఏర్పాటు చేసిన 50మంది సభ్యుల సభకు మే ఏడవ తేదీన జరిగిన ఎన్నికల్లో మితవాద, తీవ్రవాదుల పార్టీలకు చెందిన వారు 33మంది ఎన్నికకావటాన్ని కమ్యూనిస్టు పార్టీ ఉటంకించింది. ఆ ఎన్నికల్లో రెండు స్థానాలను పొందిన పార్టీకి ఎనిమిదిశాతం ఓట్లు వచ్చాయి. అక్కడి నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ విధిగా ఓటు వేయాల్సి ఉంది. పోలైన ఓట్లలో 21శాతం చెల్లనివిగా ప్రకటించారు. ఇవన్నీ కూడా వామపక్ష శక్తులుగా చెప్పుకొనే వారివేనని, వారంతా వామపక్షాలకు ఓట్లు వేసి ఉంటే ఫలితాలు వేరుగా వచ్చి ఉండేవని కమ్యూనిస్టు పార్టీ చిలీ అధ్యక్షుడు గులిరెమో టెలియర్ అన్నారు. నూతన రాజ్యాంగ రచనకు ఎంతో గట్టిపోరాటం చేయాల్సి ఉంటుందని అన్నారు.

# మనసు కవి ఆత్రేయ



1921 మే 7 న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేట మండలంలో గల మంగళంపాడు గ్రామంలో ఆత్రేయ జన్మించారు. తండ్రి కృష్ణమాచార్యులు. తల్లి సీతమ్మ. చిన్నప్పటినుండి నాటకంలోని పద్యాలను రాగ యుక్తంగా చదివేవారు. సమాజంలో మధ్య తరగతి కుటుంబ సమస్యలను తీసుకుని మనోహరమైన నాటకాలుగా మలిచారు. 'ప్రవర్తన', 'ఎన్.జి.వో' నాటకాలు ఆంధ్ర నాటక కళా పరిషత్ అవార్డులను గెలుచు కున్నాయి. విశేషంగా రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రదర్శనలు జరిగాయి. అలాగే 'కప్పలు' బాగా ప్రాచుర్యం పొందిన నాటకం. రాయలసీమ క్షామ పరిస్థితులను వివరించే 'మాయ' నాటకం, స్వాతంత్ర్యా నంతరం దేశంలో చెలరేగిన హిందూ ముస్లిం హింసాకండను 'ఈనాడు' అనే మూడంకాల నాటకం, విశ్వశాంతిని కాంక్షించే 'విశ్వశాంతి' నాటకాన్ని రచించారు. విశ్వశాంతి నాటకానికి కూడా రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది. 'సామ్రాట్ అశోక', 'గౌతమ బుద్ధ', 'భయం' నాటకాలు కూడా వ్రాసారు. ఆత్రేయ పలు చలన చిత్రాలకు సంభాషణలు, పాటలు రాశారు. ఆయన పాటలలో ఎక్కువగా మనసుకు సంబంధించిన ప్రస్తావన ఉండటం వలన అతను మనసు కవి, మన సుకవి అయ్యారు. దీక్ష (1950) చిత్రానికి తొలిసారి గీత రచన, అదే సంవత్సరంలో విడుదలైన సంసారం చిత్రానికి తొలిసారి కథా రచన చేసారు. వాగ్ధానం (1961) చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం కూడా చేసాడు. చిన్ని చిన్ని పదాలతో స్పష్టమైన భావాన్ని పలికించడంలో ఆత్రేయ ఘనాపాఠి. తెలుగు పాటను ఆస్వాదించే అందరి మనసులను దోచుకున్న ఈ మనసు కవి 1989, సెప్టెంబర్ 13 న ఈ లోకాన్ని వదిలి పోయారు. ఆత్రేయ తాత్విక ధోరణితో రాసిన సంభాషణలు జీవిత తత్వాన్ని గుట్టు విప్పుతాయి. జీవితాన్ని కాచి వడబోసిన నగ్నసత్యాలు. ప్రతి వ్యక్తి జీవితానికి మార్గ దర్శకాలు. "వెలుగు నీడలు" చిత్రంలో ఇటువంటి ఓ అద్భుత సంభాషణ తనదైన శైలిలో రాసి ఓ సన్నివేశానికి ఆత్రేయ జీవం పోసారు. సెంటిమెంటల్ అనే పదానికి భావగర్భితమైన, కరుణ రసముగల, శృంగార భావములుగల అర్థాలు న్నాయి. సినిమా పరిభాషలో సెంటిమెంటల్ డైలాగ్స్ అంటే పరస్పర ప్రేమాను రాగాలను, ఆత్మీయానుబంధాలతో, కరుణ రస భరితంగా ఒకరికొకరు సంభాషించు కోవడం. సెంటిమెంటల్ డైలాగ్స్ రాయడంలో ఆత్రేయది అందెవేసిన చెయ్యి. ఆత్రేయకు లేడీస్ సెంటిమెంట్లు లేక పోయినా లేడీస్ సెంటిమెంట్ డైలాగ్స్ బాగా రాస్తారని చెప్పుకుంటారు. ఆత్రేయ గొప్ప వేదాంతి. ప్రతి విషయాన్ని వాస్తవిక దృష్టితో ఆలోచించి సంభాషణలను సమకూర్చాడు. "వేదాంతం, వైరాగ్యం ఒంట పడితే చాలా ప్రమాదం. వాటి జోలికిపోకుండా ఉంటే చాలా మంచిది. అవి మనిషిలోని కార్య దీక్షను, గట్టి విశ్వాసాలను దెబ్బతీస్తాయి" అని ఆత్రేయ అనే వారు. శృంగార రసం శృతి మించితే అశ్లీలం అవుతుంది. ఇటువంటి కొన్ని సన్నివేశాలకు రచయిత పచ్చిగా రాయక తప్పదు. నేను రాయను అని మడికట్టుకు కూర్చుంటే సినీ రచయితగా చిత్ర పరిశ్రమలో ఏ రచయితా నిలబడ లేడు. ఈ కారణమే ఆత్రేయను బూత్రేయ అని కూడా పేరు మూట గట్టుకునేలా చేసింది. 'దీక్ష' (1950) చిత్రానికి తొలిసారి అతను పాటలు రాశారు. "పోరా బాబు పో.." అంటూ సాగే పాట ప్రేక్షకులను, సినీ మేకర్స్‌ని బాగా ఆకట్టు కోవడం ఆత్రేయ పాటల్లోని మాధుర్యం ఏంటో సినిమా పరిశ్రమకు తెలిసింది. అదే ఏడాదిలో విడుదలైన 'సంసారం' చిత్రానికి తొలిసారి కథా రచన కూడా చేశారు. దీంతో దర్శక, నిర్మాతలంతా ఆత్రేయతో పాటలు రాయించేం దుకు క్యూ కట్టారు. 'అర్ధాంగి' చిత్రంలో 'రాక రాక వచ్చావు చందమామా..', 'తోడి కోడళ్ళు' చిత్రంలో 'కారులో షికారుకెళ్లి...', 'శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం'లో 'శ్రీశైలవాసా శ్రీ వెంకటేషా...', 'మంచి మనసులు'ల్లో 'శిలలపై శిల్పాలు చెక్కినారు...', 'మూగ మనసులు' చిత్రంలో 'ముద్ద బంతి పువ్వులో...' 'డాక్టర్ చక్రవర్తి'లో 'నీవులేక వీణ ...', 'అంతస్తులు'లో 'తెల్ల చీర కట్టుకున్నది ఎవరి కోసము...', 'ప్రేమ్‌నగర్'లో 'నేను పుట్టాను ఈ లోకం మెచ్చింది. నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది. నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది...', 'మరోచరిత్ర'లో 'ఏ తీగ పువ్వునో ఏ కొమ్మ తేటినో...', 'ఇంద్ర ధనస్సు'లో 'నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి...', 'అంతులేని కథ'లో 'కళ్ళల్లో ఉన్నదేదో కన్నులకు తెలుసు...', 'మరో చరిత్ర'లో 'విధి చేయు వింతలన్నీ...', 'ఇది కథ కాదు'లో 'సరిగమలు గలగలలు...','స్వాతిముత్యం'లో 'చిన్నారి పొన్నారి కిట్టయ్య...' తోపాటు 'తేనే మనసులు', 'ప్రైవేట్ మాస్టర్', 'బ్రహ్మచారి', 'మట్టిలో మాణిక్యం', 'బడి పంతులు', 'పాపం పసివాడు', 'భక్త తుకారం', 'బాబు', 'జ్యోతి', 'అందమైన అనుబంధం', 'గుప్పెడు మనసు', 'ఆకలి రాజ్యం', 'అభిలాష', 'కోకిలమ్మ', 'అభినందన', 'ప్రేమ' వంటి చిత్రాల్లో 400లకుపైగా పాటలు రాసి తెలుగు ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారు. పాటలన్నీ భావోద్వేగాల సమాహారంగా ఉండటంతో ఆత్రేయను 'మనసు కవి'గా ప్రేక్షకులు, అభిమానులు అభివర్ణించారు. ఎంతటి బరువైన భావాలనైనా అర్థవంతమైన తేలికైన పదాలతో పలికించడంతో ఆత్రేయ దిట్ట. మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను చవిచూశారు. పాటల్లో తన అనుభవాలను పొదిగి, గుండె బరువును దించుకునే వారని ఆయన సన్నిహితులు పలు సందర్భాల్లో చెప్పారు. రాయక నిర్మాతలనూ రాసి ప్రేక్షకులనూ ఏడిపిస్తాడని ఆయన పై ఓ ఛలోక్తి. కానీ ఆత్రేయ... రాస్తూ నేనెంత ఏడుస్థానో ఎందరికి తెలుసు అనేవారు. తెలుగు సినిమా పాటలను మామూలు వాడుక మాటల తోనే రాయగలిగిన ప్రతిభా శాలి ఆత్రేయ. ఉదాహరణకు, తేనె మనసులు సినిమాలో ఈ రెండు పాటలు "ఏవమ్మా నిన్నేనమ్మా ఏలా ఉన్నావు," "నీ ఎదుట నేను వారెదుట నీవు, మా ఎదుట ఓ మామా ఎప్పుడుంటావు." అలాగే ప్రేమనగర్ సినిమాలో "నేను పుట్టాను ఈలోకం మెచ్చింది,, నేను ఏడ్చాను ఈ లోకం నవ్వింది, నేను నవ్వాను ఈ లోకం ఏడ్చింది." పాట,, "తేట తేట తెలుగులా తెల్లవారి వెలుగులా" పాట. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ చిట్టా అనంతమే అవుతుంది. మరోచరిత్ర సినిమాకి రాసిన పాటలు ఏ తీగ పువ్వునో...ఏ కొమ్మ తేటినో... పదహారేల్లకు...నీలో నాలోబ, లే బలే మగాడివోయ్ ...నీ అన నీ దానినోయ్...అనే పాటలు ఇప్పటికి శ్రోతలని అలరిస్తూనే ఉన్నాయి. కృష్ణ, శారదలు నటించిన "ఇంద్ర ధనుస్సు" సినిమాలోని పాట "నేనొక ప్రేమ పిపాసిని నీవొక ఆశ్రమ వాసివి" అనే పాట ఆత్రేయకు అత్యంత ఇష్టమైన పాటగా చెబుతారు. అతన్ను ఒకసారి ఏదో సందర్భంలో ఈ పాట నా జీవితానికి సంబంధించిన పాట అని చెప్పారు. మనసును గూర్చి ఆత్రేయ రాసినన్ని పాటలు వేరొకరు రాసి ఉండలేదు. అందుకనే ఆయనను మనసు కవి అనేవారు. ఆత్రేయ పాటల రచయిత మాత్రమే కాకుండా, అనేక సినిమాలకు మాటల రచయితగా కూడా ఉన్నారు. ముఖ్యంగా ప్రేమనగర్ సినిమా విజయంలో ఆత్రేయ రాసిన పాటలు, మాటలు ముఖ్యభూమిక వహించిందంటే అతిశయోక్తి కాదు.

# ఉపవాస దీక్షలతో సంపూర్ణ ఆయురారోగ్యాలు

శారీరక ఆరోగ్యంతోనే మానసిక ఉల్లాసం సిద్ధిస్తుందని మనకు తెలుసు. శారీరక ఆరోగ్య సంరక్షణకు అనేక పద్ధతులను, జీవన విధానాలను అలవర్చుకుంటున్నాం. శారీరక వ్యాయామం, యోగాప్రాణాయామాలను నిత్య దినచర్యల్లో భాగం చేసుకుంటున్నాం. శారీరక మానసిక ఆరోగ్య సిద్ధికి మనం తీసుకునే ఆహారం కూడా ప్రధాన భూమికలను నిర్వహిస్తున్నాయని తెలుసు కోవాలి. నిత్యం పోషకాహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో నిరాహార లేదా ఉపవాసాలను దీక్షగా పాటించడం కూడా అంత కన్న ఉత్తమం. మన ఆరోగ్య సౌభాగ్యాలను కాపాడాలనే సదుద్దేశంతో మన సనాతన ధర్మం దేవుడి పూజలో భాగంగా వారానికి కనీసం ఒక రోజు ఉపవాసం లేదా నిరాహార దీక్షలో ఉండేలా సూచించింది. బరువు పెరగడం, జీవనశైలి వ్యాధుల బారిన పడడానికి ప్రధాన కారణాలుగా విచక్షణ మరిచి తిండి తినడం, అదుపు తప్పి ఫాస్ట్ ఫుడ్స్ లేదా జంక్ ఫుడ్స్ తీసుకోవడం లాంటివి దోహదపడుతున్నాయని తెలుసుకోవాలి.

అంతర్జాతీయ నిరాహార లేదా ఉపవాస దినం–2024 నినాదం:

బరువును అదుపులో పెట్టుకోవడం, కొవ్వును కరిగించడం, శారీరక ఆరోగ్యానికి పునాదులు వేయడం, ప్రమాదకర ఆహారపు అలవాట్లు లాంటి అంశాల పట్ల అవగాహన కల్పించడానికి యూకె మహిళ 'మేరీ ఇవాన్స్' చొరవతో 1993 నుంచి ప్రతి ఏట 06 మే రోజున ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ నిరాహార లేదా ఉపవాస దినం (ఇంటర్నేషనల్ నో డయట్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. మూఢనమ్మకాలకు మంగళం పాడుతూ సంపూర్ణ శారీరక, మానసిక ఆరోగ్యాల పరిరక్షణకు వారానికి ఒక సారి నిరాహార లేదా ఉపవాసాలను పాటించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. శరీర సానుకూలత (బాడీ పాసిటివిటి) సూత్రాలు, పరిమిత ఆహారం తీసుకునే నియమాలను పాటించడం మన జీవనశైలిలా భాగం చేసుకోవాలి. అంతర్జాతీయ నిరాహార లేదా ఉపవాస దినం–2024 నినాదంగా "అసబద్ధ ఆహారపు అలవాట్ల కట్టడితో నిన్ను నువ్వు ప్రేమించడం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ఉపవాస దీక్షలతో పలు వ్యాధులు కట్టడి చేయబడి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ వేదిక ఉపయుక్తం అవుతున్నది.

ప్రతికూల ఆహార అలవాట్లు విషతుల్యం:

విచక్షణారహిత ఆహారపు అలవాట్లు విషతుల్యమని, మనం తీసుకునే ఆహారమే మనకు ఆరోగ్య ప్రదాతలని, కృత్రిమ అందాల వేటలలో అసంబద్ధ ఆహారపు అలవాట్ల చేసుకోవడం లాంటి విషయాలను ప్రజలకు అవగాహన కల్పించాలి. మనం తిన్న ఆహారం మనకు అవసర శక్తిని, చైతన్యాన్ని, పోషకాలను అందించాలి. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే, మన ఆరోగ్యం మన కంచంలోనే" అనే నినాదాలను నిత్యం స్మరణ చేసుకోవాలి. 'పరిపూర్ణ ఆరోగ్య సిద్ధికి పరిమిత సమతుల ఆహారం' అనే సూక్తిని సదా గుర్తుంచుకోవాలి. "నిన్ను నువ్వు ప్రేమించడం అంటే ఏం తినాలి, ఎంత తినాలి, ఎప్పుడు తినాలి, ఎప్పుడు మానాలి" అనే విషయాలను అర్థం చేసుకొని ఆచరించడమే. ఆహారపు అలవాట్లు అదుపు తప్పితే స్థూలకాయం, రోగాలకు ఆహ్వానం, సైజ్ పెరిగి ఆత్మన్యూనత లాంటి అనారోగ్యాలు మనల్ని ఆక్రమిస్తాయి. అసంబద్ధ ఆహారపు రుచులకు లొంగితే మన శరీరం అనారోగ్యాల బారిన పడుతుంది.

నిరాహార లేదా ఉపవాసాల ప్రయోజనాలు:

మన ఇంట్లో పిల్లలకు, యువతకు సరైన ఆహారపు అలవాట్లను అందించడం పెద్దల కనీస బాధ్యత. అసాధారణ, ప్రతికూల శరీర మార్పులకు పునాది మనం నిత్యం తీసుకునే ఆహారమే అని గమనిస్తూ నిరాహార లేదా ఉపవాస క్రమశిక్షణలు పాటిస్తూ మన ఆరోగ్య పరిరక్షణకు బాటలు వేసుకుందాం. క్రమశిక్షణతో ఉపవాసాలు పాటిస్తే గ్లూకోజ్ నియంత్రణ, ఇన్సులిన్ అదుపు, జీవక్రియ ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, బరువు అదుపు, దీర్ఘాయువు, మెదడు ఆరోగ్యం, వాపులు తగ్గడం, హార్మోన్ నియంత్రణ, బిపీ అదుపు, చెడు కొలెస్టరాల్ స్థాయి తగ్గుదల, ఒత్తిడి నియంత్రణ, వృద్ధాప్య నియంత్రణ, క్యాన్సర్ కట్టడి, సానుకూల జీర్ణ క్రియ, థైరాయిడ్ రుగ్మతల కట్టడి, సరళ సుస్థిర జీవన యాత్రలు లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ఎప్పుడూ తింటేనే కాదు ఉపవాసం ఉంటే కూడా ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలుసుకుందాం, పరిమిత మోతాదులో పోషకాహారం మాత్రమే తీసుకుందాం.

క్రమం తప్పకుండా ఉపవాసాలు పాటిస్తూ మన శరీరానికి ఉపశమనం, విశ్రాంతులను బహుకరిద్దాం.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# అపార అనుభవశాలి దామోదరం సంజీవయ్య



దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రి, అలాగే తొలి దళిత ముఖ్యమంత్రి. సంయుక్త మద్రాసు రాష్ట్రంలో, ఆంధ్రరాష్ట్రంలో, కేంద్ర ప్రభుత్వంలో అనేకసార్లు ఆయన మంత్రి పదవులు నిర్వహించగా, రెండుసార్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన ప్రత్యేకత ఆయనది. అలాగే కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షులు కూడా. 38 ఏళ్ల చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కింది. వివిధ శాఖల్లో మంత్రిగా పని చేసిన గొప్ప రాజకీయవేత్త, అపార అనుభవశీలి, స్నేహశీలి, సౌమ్యుడు, సాహితీవేత్త, ఆదర్శప్రాయుడు, చిరస్మరణీయుడు దామోదరం సంజీవయ్య. ముఖ్యమంత్రిగా దిగిపోయిన మర్నాడే తన భార్యను వెంట బెట్టుకుని సినిమాకున్నడచి వెళ్లడాన్ని బట్టి ఆయన అసామాన్య వ్యక్తిత్వం స్పష్టం అవుతుంది. దావోదరం సంజీవయ్య, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వంలో తెలుగు భాష వాడుక అధికం చేయడం, భూసంస్కరణల అమలు ఇలా ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలు ఆయన హయాంలో చేపట్టారు. దామోదరం సంజీవయ్య (ఫిబ్రవరి 14,1921 – మే 7,1972) 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో చదువుకోవటానికి అవకాశాలు లేని ఒక దళిత నిరుపేద కుటుంబంలో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించారు. పేద కుటుంబంలో పుట్టినా పట్టుదలే పెట్టుబడిగా 'లా' డిగ్రీ సాధించిన అనన్యుడు. అనంతపురం దత్తమండల కళాశాలలో గణితము, ఖగోళ శాస్త్రములు అధ్యయనము చేశారు. 1942లో బీ.ఏ పూర్తి చేసిన తర్వాత, సంజీవయ్య కర్నూలు పట్టణ రేషనింగ్ ఆఫీసులో గుమస్తాగా 48.80 రూపాయల జీతముతో ఉద్యోగములో చేరారు. 1944 లో కొంతకాలము మద్రాసు కేంద్ర ప్రజా పనుల శాఖ కార్యాలయములో సహాయకునిగా, 1945 జనవరిలో కేంద్ర ప్రజా పనుల శాఖ తనిఖీ అధికారిగా, కొంత సమయము మద్రాసులోని పచ్చయప్ప పాఠశాలలో అధ్యాపకునిగా పని చేసారు. సంజీవయ్య 1946లో అప్పటి బళ్లారి జిల్లా జడ్జి కే.ఆర్.కృష్ణయ్య చెట్టి ప్రోత్సాహముతో మద్రాసు లా కాలేజీలో 'ఎఫ్.ఎల్' లో చేరారు. అప్పట్లో కాలేజిలో స్కాలర్‌షిప్పు ఇచ్చే పద్ధతి ఉండేది కాదు. అందువలన సంజీవయ్య మద్రాసు జార్జ్‌టౌన్ లోని ప్రోగ్రెస్సివ్ యూనియన్ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం గణిత అధ్యాపకునిగా పనిచేశారు. అక్కడ ఇచ్చే 90 రూపాయల జీతముతో హాస్టలు ఖర్చులు భరించేవాడు. లా చదువుతున్నపుడు సంజీవయ్యకు రోమన్ న్యాయానికి సంబంధించిన లాటిన్ పదాలు గుర్తు పెట్టుకోవడము కష్టమయ్యేది. లాలో ఆయనకు సహాధ్యాయి అయిన ప్రముఖ రచయిత రావిశాస్త్రి వాటిని తెలుగు పాటగా మలిచి పాడుకుంటే బాగా గుర్తుంటాయని సలహా ఇచ్చారు.

1950 అక్టోబర్ లో మద్రాసు బార్ లో న్యాయవాదిగా నమోదు చేసుకొన్నాడు. ఆయన గణపతి వద్ద ఆ తరువాత జాస్తి సీతామహాలక్ష్మమ్మ వద్ద సహాయకునిగా పనిచేశారు. సంజీవయ్య మంచి వక్త. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ ధారాళంగా, మనోరంజకంగా మాట్లాడేవారు. టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గములో ఆరోగ్యశాఖా మంత్రిగా ఉండగానే సికింద్రాబాదులో పాఠశాల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కృష్ణవేణిని సంజీవయ్య 1954, మే 7 న పెద్దలు కుదిర్చిన పెళ్ళి చేసుకున్నాడు. వీరికి సంతానము లేని కారణాన సుజాత అనే ఒక బాలికను దత్తత తీసుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి తన ప్రత్యర్థి అయిన పిడతల రంగారెడ్డిని దెబ్బకొట్టాలని కర్నూలు జిల్లాలోని బస్సురూట్లను జాతీయాకరణ చేశారు. అప్పుడు సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందువల్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ స్థానంలో తాత్కాలికంగా కేంద్ర మధ్యవర్తిగా దామోదరం సంజీవయ్యను 1960 జనవరిలో రాష్ట్రానికి తీసుకు వచ్చారు.

సంజీవయ్య శాసన సభలో అధిక సంఖ్యాకుల బలంతో వచ్చిన వ్యక్తి కాదు. సహజంగా కుల, ముఠా రాజకీయాల మధ్య సతమత మయ్యారు. బలీయమైన రెడ్డి వర్గం ఎ.సి.సుబ్బారెడ్డి నాయకత్వాన ఎదురు తిరిగి సొంత పక్షం పెట్టుకున్నారు. 1962లో ముఖ్యమంత్రిగా దిగిపోయిన సంజీవయ్య, గవర్నరుకు రాజీనామా సమర్పించిన మర్నాడే సికిందరా బాదులో తన భార్యను వెంట బెట్టుకుని అజంతా టాకీసులో సినిమాకని నడచి వెళ్ళారు. సంజీవయ్య వ్రాసిన లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పుస్తకాన్ని ఆక్స్ ఫర్డ్ వారు ప్రచురించారు. 1950 – 1952 ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యుడుగా, 1952 ఏప్రిల్ 20 – 1953 అక్టోబర్ 1 రాజాజీ మంత్రివర్గములో మద్రాసు రాష్ట్ర మున్సిపల్, సహకార శాఖా మంత్రిగా, 1953 అక్టోబర్ 1 – 1954 నవంబర్ 15 ప్రకాశం మంత్రివర్గములో ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య, హరిజనోద్ధరణ, పునరావాస శాఖా మంత్రిగా, 1955 మార్చి 28 – 1956 నవంబర్ 1 బెజవాడ గోపాలరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర రాష్ట్ర రవాణా, వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగా, 1956 నవంబర్ 1 – 1960 జనవరి 10 నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శ్రమ, స్థానిక స్వయం పరిపాలనా శాఖ మంత్రిగా, 1960 జనవరి 11 – 1962 మార్చి 29 ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 1962 జూన్ – 1964 జనవరి 6 అఖిల భారత కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు. 1964 జనవరి 24 – 1964 జూన్ 9 నెహ్రూ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖామంత్రిగా, 1964 జూన్ 9 – 1966 జనవరి 23 లాల్ బహుదూర్ శాస్త్రి ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖమంత్రిగా, 1966 జనవరి 24 – 1967 మార్చి 12 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి1970 ఫిబ్రవరి 18 – 1971 మార్చి 18 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, పునరావాస శాఖ మంత్రిగా, 1971 మార్చి 18 నుండి 1972 మే 7 వరకు అఖిల భారత కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడుగా పని చేశారు. 1967లో ఎన్నికల ప్రచార సమయములో విజయవాడ నుండి హైదరాబాదుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై, కోలుకో లేక, 1972 మే 7 వ తేదీ రాత్రి 10:30 గంటల ప్రాంతములో ఢిల్లీలో గుండె పోటుతో మరణించారు. ఆయన స్మారకార్థం పాటిగడ్డ సమీపమున ఒక ఉద్యానవనమును పెంచి ఆయన పేరు మీదుగా సంజీవయ్య పార్కు అని పేరు పెట్టారు. 2008 లో విశాఖపట్నంలో స్థాపితమైన ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ లా యూనివర్సిటీకి ఆయన జ్ఞాపకార్థం 2012 లో దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ అని పేరుమార్చారు.

# బీఆర్ఎస్ కే మాదిగల మద్దతు

## ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు తగరం మధు రాజు



మంచిర్యాల మే 06వు దయం చెన్నూరు : రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో తగరం మధు రాజు తెలంగాణ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు సంపూర్ణ మద్దతు బి ఆర్ ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించారు అయన మాట్లాడు తు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపుకు మాదిగలంతా కృషి చేయాలని మనవి చేయడం జరిగింది. ఎమ్మార్పిఎస్ మద్దతు తెలియజేయడం జరిగింది. జాతీయ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ వర్గీకరణ చేయకుండా మాదిగ ప్రజలను మోసం చేసింది అని ప్రాంతీయ పార్టీల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ 12 నుండి 14 సీట్లు సాధించడం ద్వారా వర్గీకరణ విషయము సులువుగా జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శ్రవణ్ మండల అధ్యక్షులు ప్రశాంత్ , ఇంచార్జి అశోక్ కారదర్శి కె.రాజు నరేందర్ శ్రీనివాస్ పోశం రాజు సురేష్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# తానూర్ మండలం బిజెపి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు,



నిర్మల్ జిల్లా తనూర్ మండలం. మే 06 (వుదయం విలేఖరి ) దాహేగాన్ గ్రామంలో ఉపాది హామీ ప్రదేశంలో లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహణ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించిన బీజేపీ మండల ప్రెసిడెంట్ యాతలం చిన్నారెడ్డి, భోస్లే బాజీరావ్. నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని చేసేందుకు బీజేపీ కి ఓటు వేయాలని అభ్యర్థించారు. గోడం నగేష్ గారిని గెలిపించాలని కోరారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలి : రాజు యాదవ్



మంగపేట ,మే 04(వుదయం ప్రతినిధి): మంగపేట మండలం రామక్కపేట గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థి మాలోతు కవితను భారీ మెజారిటీతో గెలిపించాలని బి.ఆర్.ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని రావణక్క పేట గ్రామంలో గుండేటి రాజు యాదవ్ ఇంటింటి ప్రచారం మొదలుపెట్టారు రాజు యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ని మండలం నుండి భారీ మెజార్టీ ఇవ్వాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. విజయవంతం చేయాలని నాయకులకు విజ్ఞప్తి చేశారు. మంగపేట మండలం లోనీ ఇంటింటి ప్రచారం చేస్తూ మాలోతో కవితని భారీ మెజారిటీ రావాలని ఓటర్లని అడిగారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల నరేందర్, రవణక్కపేట గ్రామ ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సాంబశివరావు, ఓడపెల్లి వేణు,

# 15వ వార్డు లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఆడేపు కమల మధు దంపతులు



కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 15వ వార్డు భీముని దుబ్బ లో సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల అదేశాల మేరకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించిన 15వ వార్డు కౌన్సిలర్ ఆడేపు కమల మధు దంపతులు ఈకార్యక్రమంలో ఆడేపు కమల మధు దంపతులతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మతోన్మాద బీజేపీని ఓడించి ఇండియా కూటమిని గెలిపించండి...

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్య నాయక్



అచ్చంపేట 2024 మే06 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... ఈ దేశంలో పది సంవత్సరాలపాటు రాజ్యాని ఏలిన బిజెపి ప్రభుత్వం ఈ దేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని కులాల, మతాల మధ్య వైశాల్యాలు రేపుతూ రాజకీయ ప్రయోజనం పొందడవే ఏకైక మార్గంగా ఎంచుకున్న బిజెపిని ఓడించి ఇండియా కూటమిలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని గెలిపించాలని వారు అన్నారు. సోమవారం బల్మూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశము కామ్రేడ్ లాల్ మహమ్మద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని మారుస్తామని పదేపదే చెబుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ఓడించడం కోసం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ బి ఆర్ ఎస్ ఇండియా కూటమిలో చేరకుండా ఒంటరిగా పోటీ చేయడం అంటే బిజెపికి మద్దతు తెలపడమే తప్ప మరొకటి కాదని వారు అన్నారు. మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే దేశాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు హోల్సేల్గా అమ్మేయడమే తప్ప మరొకటి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని మోడీ మోసపూరిత మాటలతో మతాల మధ్యన, కులాల మధ్యన చిచ్చులు పెట్టి సెంటిమెంటుతో తిరిగి అధికారంలోకి రావాలని చూడడం దుర్మార్గం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పౌర హక్కులను కాపాడుకునేందుకు రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలు బిజెపికి తగిన బుద్ధి చెప్పినప్పుడే మనుగడ ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను విస్మరించి అహంకారపూరితంగా పాలన కొనసాగించిందన్నారు. అందుకే రాష్ట్రంలో ప్రజలు బుద్ధి చెప్పారని వారు గుర్తు చేశారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం బ్రతికి బట్ట కట్టుకోవాలంటే ఇండియా కూటమిని గెలిపించక తప్పదని ఈ దేశ ప్రజలందరూ కూడా మతోన్మాద బీజేపీని ఓడించి ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం శంకర్ నాయక్, మండల నాయకులు లాల్ మమ్మద్ ,ఆంజనేయులు, భారిమమ్ ,బాలు , శ్రీరామ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించిన గోపాల్ రెడ్డి...

## ప్రధాని నరేంద్ర మోడీ 18గంటలు ప్రజల కోసం పని చేస్తున్నారు...

### భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు గోపాల్ రెడ్డి

కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి వారితో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి మాట్లాడడం జరిగింది ఈసందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కొరకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ముఖ్యంగా ఉపాధి హామీ కూలీలకు నేరుగా వారి ఖాతాల్లో పనికి తగ్గ వేతనం జమ చేస్తున్నారన్నారు విశ్వకర్మ యోజన ద్వారా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే వారికి తక్కువ వడ్డీతో లోన్లు మంజూరు చేస్తున్నారని 500 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న భవ్యమైన దివ్యమైన రామ మందిరాన్ని కోర్టు ఆదేశానుసారం అయోధ్యలో మందిరాన్ని నిర్మించినారని ప్రధానమంత్రి మోడీ 18 గంటలు మన కొరకు పని చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు

భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అనేక పోరాటాలు చేసి తెలంగాణ పోరాటంలో కూడా అనేక సందర్భాల్లో వారు పోరాటం చేసినారని పార్లమెంట్ సభ్యునిగా ఉండి గత ప్రభుత్వం చేసిన అన్యాయాలపై పోరాటం చేసి రైతుల కొరకు ఉ ద్యోగుల కొరకు కార్మికుల కొరకు ఆర్టీసీ విద్యార్థుల కొరకు జైలుకు వెళ్లారని ఇలాంటి బిజెపి అభ్యర్థిని ఈ నెల 13వ తేదిన జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు



ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్ రావు గంద్ర అజయ్ మండల కోఆర్డినేటర్ సంపత్ నాగిరెడ్డి మధు ఇప్ప పెల్లి గ్రామ బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీగా అరుణమ్మ గెలవాలి మోడీ మళ్ళీ ప్రధాని కావాలి



నారాయణపేట జిల్లా మే06(వుదయం ప్రతినిధి) పాలమూరు బిజెపి ఎంపీ అభ్యర్థిగా అరుణమ్మ గెలవాలి దేశ ప్రధానిగా మళ్లీ మోడీ రావాలని తొమ్మిదో వార్డులో సోమవారం బిజెపి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్పిఎస్ పట్టణ అధ్యక్షులు బి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పాలమూరు ఎంపీ అభ్యర్థిగా అరుణమ్మను గెలిపించాలని వారు కోరారు. అంతేకాక దేశ ప్రధానిగా ముచ్చటగా మూడోసారి నరేందర్ మోడీ ప్రధానమంత్రి కావాలని వారు ఓటర్లను కోరారు. గత పది సంవత్సరాల నుండి దేశాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారని వారు అన్నారు. అంతేకాక పాలించిన పది సంవత్సరాలలో ఉచితరేషన్ బియ్యం అందజేశారని వచ్చే మరో ఐదు సంవత్సరాల పాటు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రవీణ్, సాయి, ఓంకార్, తిరుపతి, పవన్, వెంకటేష్ ,ఆకాశలతో పాటు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నార

# ఇసుక క్వారీల గుత్తేదారుల అక్రమాలకు అధికారులు అన్నితామై అభయహస్తం ఇస్తున్నారా.?





జయుశంకర్ భూపాలపల్లి వే 6(వుదయం ప్రతినిధి) : ఇసుక క్వారీల గుత్తేదారుల అక్రమాలకు సంబంధిత శాఖ అధికారులు అన్నీ తామై ప్రోత్సహించే విధంగా అభయహస్తం ఇస్తున్నారా అని టిఆర్ఎస్ పార్టీ యువజన మండల ఉపాధ్యక్షుడు సంద్ర రాజు తోపాటు ఆయా గ్రామాలకు చెందిన పలువురు ప్రజలు ఆరోపించారు సోమవారం వారు వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో మ్యాణువల్ పద్ధతిలో నిర్వహించేలా 6ఇసుక క్వారీలు మంజూరు చేసారు. ఇసుక క్వారీలను మ్యానువల్ పద్ధతిలో నిర్వహించేలా నిబంధనలు ఉన్నాయని క్వారీలు దక్కించుకున్న పంకేన, పెద్దంపేట, అంబట్ పల్లి, క్వారీలను కాంట్రాక్ట్ తీసుకున్న కాంట్రాక్టర్లు భారీ యంత్రాలతో ఇసుకను తొడుతూ పేద ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ ఆధ్వర్యంలో క్వారీల నిర్వహణ కోసం గత ప్రభుత్వ హయాంలో పంకెన గ్రామంలో సంబంధిత శాఖ అధికారులు ఆర్భాటాలతో ప్రజలకు ఉపాధి కల్పిస్తామంటూ ప్రజాభిప్రాయ సేకరణ వేదిక ఏర్పాటు చేసి ఇసుక క్వారీలను మంజూరు చేశారని ప్రభుత్వం మారితే నిబంధనలు చట్టాలు మారుతాయా అని ప్రశ్నించారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజలకు ఉపాధి కల్పించేలా నిబంధనలు ఉన్నా అధికారుల పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్లు అక్రమాలకు పాల్పడుతూ కూలీల పొట్ట కొడుతున్నా సంబంధిత శాఖ అధికారులు అన్నితమై కాంట్రాక్టర్ల కు అభయ హస్తం ఇస్తూ ఉండడంతోనే గ్రామాలలోని కూలీలకు ఉపాధి కల్పించడం లేదా అని ప్రశ్నించారు ఈ విషయం పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేద్దామన్న సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో ఉండరని అధికారులు అసలు విధులు నిర్వహిస్తున్నారో లేదో అర్థం కాని పరిస్థితి నెలకొందని, ప్రజా ప్రభుత్వం అంటే అక్రమాలకు పాల్పడుతున్న ఇసుక క్వారీ కాంట్రాక్టర్లకు రక్షణగా వ్యవహరించడమా అని అన్నారు. అక్రమాలకు పాల్పడుతూ నిబంధనలకు విరుద్ధంగా కూలీల పొట్ట కొడుతున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవడం ఉండదా అని ఆవేదన వ్యక్తం చేశారు ఇదిలా ఉంటే ప్రజల పక్షాన నిలిచే పత్రికల్లో ఓ పత్రిక కాంట్రాక్టర్లకు అధికారులకు వత్తాసు పలుకుతూ కూలీలకు ఉ పాధి కల్పించినట్లు ప్రచురించిందని నిజానిజాలు తెలుసుకుని కూలీలకు అండగా నిలబడేలా వార్తలు ప్రచురించాలని కోరారు. అధికారులు చొరవ తీసుకుని నిబంధనలకు అనుగుణంగా క్వారీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి మే 6(వుదయం ప్రతినిధి): వివిధ సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యా లయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పి ప్రజల నుండి 12 ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకుని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, బాధితులకు పోలిసు స్టేషన్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నడి కూడ మే 5 ( వుదయం ప్రతినిధి) నడి కూడమండలంలోని కంఠాత్మకూరు గ్రామానికి చెందిన 2003 -2004 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం హన్మకొండలోని ఒక ఫంక్షన్ హాల్ లో జరుపుకున్నారు 20 సంవత్సరాల తర్వాతచిన్ననాటి తీపి జ్ఞాపకాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఉదయం నుండి సాయంత్రం వరకు సరదాగా మాట్లాడుకుని చాలా ఎంజాయ్ చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల పల్లె బోయినమహేందర్ ,బొమ్మగంటి నాగరాజు ,ఆకుల రాజు,సామాజి గణేష్ ,విజయ్, శ్రీకాంత్, మహిళా విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నేతలు...

## చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి...



కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు చేతి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన గ్యారంటీ కార్డులను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ సర్పంచ్ భైర మల్లేశం ఉప సర్పంచ్ లోక నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజా ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ మహేష్ వేముల క్రిష్ణ జక్కుల రాజాం కుంట రెడ్డి రెబ్బాస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్ కె సీతారామారావు



నాగర్ కర్నూల్ వే 06(వుదయం ప్రతినిధి):జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే. సీతారామారావు సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. వేలుకు సిరా చుక్క చూపిస్తూ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటు ను వినియోగించుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లాలో 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు చాలా ప్రాధాన్యం ఉన్నదని ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఎన్నికల్లో పౌరులు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు



జయశంకర్ భూపాలపల్లి మే 6(వుదయం ప్రతినిధి) కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు చేరుతాయని మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం మహాదేవపూర్ మండలంలోని బెంగళూరు కన్నెపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలో మన అభ్యర్థి వంశిక్రిష్ణ నీ గెలిపించి రాహుల్ గాంధీ కి ప్రధాన మంత్రిని చేయాలని కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రతీ మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఉపాధి హామీ కూలీలకు నాలుగు వందల రూపాయలు అమలు చేస్తామని అన్నారు,ఆరోగ్య శ్రీ 25 లక్షల రూపాయలు,కనీస మద్దతు ధర హామీ పంటల మద్దతు ధరకు చట్టబద్ధత,, సంవత్సరానికి 30 లక్షల ఉద్యోగాలు. తోపాటు అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజల వద్దకే చేరుతాయని అన్నారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎంపీపీ రాణి బాయి రామారావు, జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్,సీనియర్ నాయకులు వామన్ రావు, వరప్రసాద్,ఆకుల రాజయ్య,ఉపాధ్యక్షులు ములుకల పోచమల్లు, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు సల్ల సమ్మిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్లగౌడ్, మల్లికార్జున స్వామి టెంపుల్ చైర్మన్ ములుకల లక్ష్మి నారాయణ, సీనియర్ నాయకులు సల్ల తిరుపతి, సల్లూరి సధి,సీనియర్ నాయకులు చిప్ప జయంత్,ఆకుల సంతోష్,మాజీ వార్డ్ నెంబర్ మంద లచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు రాజక్క, మాజీ ఎంపీటీసీ శంకరయ్య, ములుకల తిరుపతి, కొయ్యల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,యూత్ నాయకులు ఉపాధి హామీ కూలీలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదాపూర్ పైడిమడుగు గ్రామాల్లో ఉపాధి హామీ కూలిలను ఓట్లు అభ్యర్థించిన జువ్వాడి కృష్ణారావు





కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) ఈనెల 13వ తేదిన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు సభ్యునిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటీపర్తి జీవన్ రెడ్డికి ఓటు వేసి ఎంపీగా గెలిపించాల్సిందిగా మాదాపూర్ పైడిమడుగుగ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం కోరుట్ల నియోజకవర్గంలోని మాదాపూర్ పైడుమడుగు గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు ఉపాధి హామీ కూలి రేట్లు నాలుగు వందల రూపాయలకు పెంచనున్నట్లు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పేర్కొన్న విషయాన్ని కృష్ణారావు గుర్తు చేశారు ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో కూలీలకు సరైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఎంపీటీసీ సభ్యులు చేపూరి కృష్ణారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశం గౌడ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు అసిరెడ్డి రాజేశం పడాల లచ్చన్న జనార్ధన్ మండల వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మారంపల్లి భూమయ్య బూత్ కమిటీ అధ్యక్షులు రాజేష్ జనార్ధన్ అశోక్ రాజేష్ దొమ్మటి నరేందర్ గౌడ్ పెద్ది సత్యం రెడ్డి రామ్మోహన్ మల్లారెడ్డి లక్ష్మీనారాయణ కాశిరెడ్డి రాజశేఖర్ నరేష్ శంకర్ ఇరు గ్రామాల కాంగ్రెస్ పార్టీల నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# భువనగిరిలో కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు





కేతపల్లి మే 6 (వుదయం విలేఖరి) కేతపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కోరుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారం, గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్యకర్తలంతా కష్టపడి పని చేసి చామల కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజార్టీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీల అమలు చేసిందని ఓటర్లకు తెలియజేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ను కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. సీనియర్ నాయకులు మందడి వెంకట్రాంరెడ్డి మాజీ ఎంపిటిసి కీర్తి వెంకన్న గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరెడ్డి సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూలకంటి వెంకట్ రెడ్డి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు లకపక వెంకన్న నర్సిరెడ్డి మల్క సైదిరెడ్డి మెరుగుమల్ల బిక్షం రాములు నరసయ్య కొండ సోమయ్య లకపాక ఉపేందర్ లకపాక శేఖర్ లింగంపల్లి పాండు భయ్యా భాస్కర్ బయ్య మహేష్ మెరుగుమల్ల సుధాకర్ రమేష్ గ్రామశాఖ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు ఓటేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

## – ప్రసాద్ హైట్స్ అసోసియేషన్ సమ్మేళనంలో రఘురాం రెడ్డి




ఖమ్మం మే 06 (వుదయం ప్రతినిధి):కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలతో ప్రజాస్వామ్యం ప్రమాదపుటంచున పడిందని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. నగరంలోని ప్రసాద్ హైట్స్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ.. రాములోరు, అయోధ్య అంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టడం బాధాకరమన్నారు. కేంద్రం గ్యాస్, పెట్రోలు, డీజీల్ ఇతర నిత్యావసర ధరలన్నీ విపరీతంగా పెంచి సామాన్యులను ఇబ్బంది పెడుతోందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, అసోసియేషన్ నుంచి కిలారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక కోసం బీఆర్ఎస్‌కే ఓటేద్దాం కొప్పుల ఈశ్వర్ ను గెలిపిద్దాం



జయశంకర్ భూపాలపల్లి మే 6(వుదయం ప్రతినిధి) ప్రశ్నించే గొంతుక కోసం బీఆర్ఎస్‌కే ఓటేద్దాం కొప్పుల ఈశ్వర్ ను గెలిపిద్దాం అని బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం మంథని నియోజకవర్గ ఇంచార్జ్ కేదారి గీత బాయి అన్నారు సోమవారం మహాదేవపూర్ మండలకేంద్రంలో ఆమె లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు దానిలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలిసిన ఆమె మాట్లాడుతూ, ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తుకొస్తాయని, ఎన్నికల తర్వాత వాటి అమలును దాటవేస్తారని, అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదో ప్రజలు ఆలోచన చేయాలన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజానంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ దే అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి అధికారం ఇచ్చిన ప్రజలు అరిగోస పడుతున్నారని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని అన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, మనసున్న మారాజు కొప్పుల ఈశ్వర్ కి అండగా నిలిచి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

# కంఠమేశ్వరుని ఉత్సవాలకు హాజరైన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్.



నర్సంపేట ,మే 06(వుదయం ప్రతినిధి): నర్సంపేట మండలంలోని దానరి పల్లి గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ కంఠమేశ్వరుని పండుగ ఉత్సవాలకు గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా ఈ నెల 4న ఆలయంలో దోర్న పాక అలంకరణ జరిగింది. ఆదివారం రోజు గ్రామం లోని గౌడ కులానికి చెందిన పురుషులు నూతన తెల్లని వస్త్రాలు ధరించి కొత్త బిందె లో పరిశుభ్రమైన నీరు పోసి బిందె కు పూలమాల వేసి, మూడు అడ్డ నామాలతో అలంకరణ చేసి తల పై ఎత్తు కొని గౌడ పూజారులు సమ్మయ్య, లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో ఊరేగింపు గా ఆలయానికి వచ్చి విగ్రహలకు జలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ ఊరేగింపులో హారతి పళ్లెం లతో మహిళలు, బంధువులు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. సోమవారం రోజు కంఠమేశ్వరుని బోనాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు వళ్ళాల శేఖర్ గౌడ్, సారకోలా పెద్ద మనిషి వళ్ళాల నరేష్ గౌడ్ గౌడ్,

ఆలయ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల అనిల్ గౌడ్, , మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, వళ్లాల శ్రీహరి గౌడ్, వళ్ళల అంకుస్ గౌడ్, ఎక్స్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వళ్ళాల కర్ణాకర్ గౌడ్, సట్ల రాజేందర్ గౌడ్, వళ్ళాల లింగమూర్తి గౌడ్, వెంకట్ గౌడ్, సూద్దాల శేఖర్ గౌడ్, వళ్ళల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అగచాట్లకు బిజెపి బి ఆర్ ఎస్ కారణం చల్లా వంశీ చందర్ రెడ్డి



నారాయణపేట జిల్లా మే06(వుదయం ప్రతినిధి) స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి ఆధ్వర్యంలో ధన్వాడ మండలంలోని హనుమాన్ పల్లి,కొండాపూర్,కిష్టాపూర్,రాంకిష్టయ్య పల్లి గ్రామాలలో మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి విస్తృతంగా పర్యటించి సోమవారం జోరుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు గ్రామాలలో ఆంజనేయస్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వారు నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లా పేరు చెప్పి కోట్ల పబ్బం గడుపుతున్న వారికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. బిజెపి బీహార్ ఎస్ మరోసారి మభ్యపెట్టి కోట్ల అడిగేందుకు వస్తున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,టీఎన్జీవో నేత రాజేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరి ముదిరాజ్,జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ యాదవ్,రాష్ట్ర బీసీ సెల్ నాయకులు విజయ్ కుమార్,మాజీ సర్పంచులు గోవింద్ నాయక్,శేఖర్ రెడ్డి,సురేందర్,కాలప్ప,అనంత రెడ్డి,అజయ్,సాయిలు,శ్రీనివాసులు,వెంకట్ రెడ్డి,సయ్యద్,తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేసి సాగునీరు అందించడానికి నిధులు కేటాయించి పనులకు శ్రీకారం చుట్టారని అదే బాటలో మనందరం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలచి అన్ని గ్యారంటీ పథకాలను సాధించుకొని మరింత అభివృద్ధి చెందేందుకు జరుగబోయే ఎంపీ ఎన్నికల్లో

# హజ్ యాత్రకు వెళ్లే వారికి వ్యాధి నిరోధక టీకాలు వేసిన వైద్య సిబ్బంది





గద్వాల మే 6 (వుదయం ప్రతినిధి)స్థానిక పారడైజ్ ఫంక్షన్ హాల్ గద్వాల లో హజ్ కు వెళ్లే హజ్ యాత్రికులకు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్కే. సిద్ధప్ప, డాక్టర్ నర్సింలు, డాక్టర్. సయ్యద్ ఇర్షాద్, డాక్టర్. రిజ్వాన, వైద్య సిబ్బంది హజ్ యాత్రకు వెళ్లే వారికి పోలియో, మెనింజాయిటీస్ వ్యాధి రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది నరేంద్రబాబు, రామాంజనేయులు, మక్సుద్, మణికంత, అబ్రహం, సూపర్వైజర్లు లక్ష్మి, పార్వతమ్మ ,ఆరోగ్య కార్యకర్తలు రంగమ్మ, సువర్ణ మరియుఆశలు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపి అభ్యర్థులను ఓడించండి

## కాంగ్రెస్ అభ్యర్థులకు సిపిఎం మద్దతూ

## బుక్ లెట్ ఆవిష్కరించిన లెల్లెల బాలకృష్ణ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



జగిత్యాల మే 6( వుదయం ప్రతినిధి):మే 13న జరుగుతున్న పార్లమెంటు ఎన్నికలు భారతదేశ దిశా దశ నిర్ణయించే ఎన్నికలు కావున జగిత్యాల జిల్లా ప్రజలు, సిపిఎం పార్టీ శ్రేణులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపి అభ్యర్థులను ఓడించాలని...లౌకిక ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణకు వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని లెల్లెల బాలకృష్ణ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పిలుపునిచ్చరు...ఈరోజు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల ఆఫీసులో "బిజెపి బందీ కనా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం... ఓటుతో బిజెపిని ఓడిద్దాంలి అనే బుక్ లెట్ ను ఈరోజు సిపిఎం జిల్లా ముఖ్య భాధ్యుల సమావేశంలో రిలీజ్ చేయడం జరిగింది ముఖ్య అతిథులుగా హాజరైన బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు పాటిస్తూ కార్పొరేట్ సంస్థలు, విదేశీ స్వదేశీ భౌల జాతి కంపెనీలకు కోట్లాది రూపాయలు పోగేసుకోవడానికి సహకరిస్తున్నాయి, వీరికి అనుకూలమైన రాజ్యాంగంలో చట్ట సవరణలు చేసి కోట్లాదిమంది భారత ప్రజలను నిరుపేదలుగా మారుస్తున్నారు...గత పది సంవత్సరాలుగా బిజెపి ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయకపోగా మతం పేరుతో కులాల పేరుతో ప్రాంతాల పేరుతో దేవుని పేరుతో మూఢనమ్మకాల పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ దేశంలో విధ్వంసం సృష్టిస్తున్నారని మాట్లాడినారు. ప్రతి సం. రెండు కోట్లు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎన్నికల వాగ్దానాలు ఇచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకపోగా కార్పొరేట్ కంపెనీల కోసం లక్షలాది చిన్న సన్నకారు కంపెనీలు మూతపడేటట్లు చేసి కోట్లాదిమంది నిరుద్యోగ యువతను రోడ్డు పాలు చేశారు... వ్యవసాయంలోకి కార్పొరేట్ కంపెనీలకు అవకాశాలు కల్పించే విధంగా మూడు నెలల చట్టాలు తెచ్చారు, 75 ఏళ్లుగా ప్రజలు సాధించిన ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అంబానీ అదానీలకు కార్పొరేట్ కంపెనీలకు దారా దత్తం చేసినారు...కార్పొరేట్ కంపెనీల కనుకూలంగా కార్మిక హక్కులు కాలరాసే విధంగా 12 గంటల పని దినాన్ని మళ్లీ తీసుకొచ్చారు...మళ్లీ ఈసారి దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తే దేశం 3000 సంవత్సరాల వెనక్కి నెట్టు వేయబడతది... కావున అన్ని రకాల ప్రజలు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించి బుద్ధి చెప్పాలని లెల్లెల బాలకృష్ణ పిలుపునిచ్చారు...అనంతరం టి తిరుపతి నాయక్ సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపి అభ్యర్థులను ఓడించాలని, నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా టీ.జీవన్ రెడ్డి గారిని పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీ చరణ్ గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కన్వీనర్ ఇందూరు సులోచన రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గర్వందుల రమేష్, ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రజియా సుల్తానా సిఐటియు జిల్లా నాయకులు వెలుమలపల్లి వెంకటాచారి ఎండి రఫీక్, కుంచం శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెర వృత్తిదారుల సంఘం గార్లు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు %ు% అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు...
- డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా అచ్చంపేట మండలంలో ఎన్నికల ప్రచారం...





అచ్చంపేట2024 మే06 (వుదయం ప్రతినిధి ) నాగర్ కర్నూల్ జిల్లా...అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందనీ నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు %ు% అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు విమర్శించారు. సోమవారం అచ్చంపేట మండలంలోని బక్కలింగాయపల్లి, బండతండా, అక్కారం, ఆంజనేయ, దండ్యాలం, మార్లపాడుతండా, మన్నెవారిపల్లి గ్రామాలలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయలేదు,ఎకరాకు రూ.7500 రైతుబంధు ఇవ్వలేదు, మహిళలకు ఇస్తానన్న రూ.2500 ఇవ్వలేదు, నిరుద్యోగ భృతి ఇవ్వలేదు, ఫిబ్రవరి 1న ప్రకటిస్తానన్న జాబ్ క్యాలెండర్ లేదు ఆసరా పించన్ రూ.4000 ఇవ్వలేదు, ఇందిరమ్మ ఇళ్లు రాలేదు, కౌలు రైతులకు సాయం ఇవ్వలేదు, భూమి లేని నిరుపేదలకు సాయం ఇవ్వలేదు, యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదు, కళ్యాణలక్ష్మి ద్వారా రూ.100116/- తులం బంగారం లేదు,ఇలాంటి అబ్బదపు హామీలతో కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఓట్లకు వచ్చిందనిఘ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వెయ్యొద్దని అన్నారు.

నాగర్ కర్నూల్ ఎంపీ గా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మెన్ రాజిరెడ్డి, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, మైనార్టీ నాయకులు అమీనొద్దీన్, మాజీ సర్పంచులు సేవ్యనాయక్, రాజేష్, నాయకులు హన్మంత్, రమేష్ నాయక్, రవి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# పిల్లల్లో 'ఆటిజమ్'..

- ఈ లక్షణాలను గుర్తించడం ముఖ్యం..
- పీడియాట్రిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ స్పెషలిస్ట్ చలమల శ్రీనివాసులు గౌడ్



అచ్చంపేట2024 మే06 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...వయస్సుకు తగ్గట్లు పిల్లల్లో రావాల్సిన మానసిక పరమైన ఎదుగుదల రాకుండా ఉండే పరిస్థితినే 'ఆటిజం' అంటారని, ఇది పిల్లల్లో బాల్యంలోనే ప్రారంభమయ్యే అరుదైన సమస్యని పీడియాట్రిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ స్పెషలిస్ట్ చలమల శ్రీనివాసులు గౌడ్ అన్నారు. సోమవారం ఆయన 'వుదయం '' కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆయన మాటల్లోనే... ప్రతి 60 మందిలో ఒకరు లేదా ఇద్దరు చిన్నారుల్లో ఈ సమస్య కనిపిస్తోంది. 2023 నాటికి ప్రపంచ వ్యాప్తంగా సుమారు 70 కోట్ల మందిలో ఈ లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. ఇది పెద్ద ప్రమాదం కానప్పటికీ దీనిని నివారించడంలోనే అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆటిజం లక్షణాలు మూడేళ్ల వయసు నిండక ముందే కనిపిస్తాయి. ఇది లింగ బేధంతో సంబంధం లేకుండా వచ్చే సమస్య. బుడిబుడి అడుగులతో ముద్దు మాటలతో, బోసి నవ్వులతో ఉండాల్సిన చిన్నారులు అందుకు భిన్నంగా ఉలుకూ, పలుకూ లేకుండా ఉండిపోవడం, ఏదో తెలియని పరధ్యానం, కారణం లేకుండానే బిగ్గరగా ఏడవడం, పదేపదే అల్లరి చేయడం, తమను తామే గాయపర్చుకోవడం, పిలిచిన పలకక పోవడం , సూటిగా కళ్ళలోకి చూడక పోవడం , వయసుకు తగట్టు మాట్లాడక పోవడం ,సూచనలు చేస్తే అవి చేయకపోవడం వంటివి చేస్తుంటారు. ఏడాది వయస్సు వచ్చేసరికే తప్పటడుగులు వేయాల్సిన చిన్నారుల్లో కనిపిస్తున్న ఈ మానసిక ఎదుగుదల లోపం తల్లిదండ్రులకు శాపంగా మారుతోంది. ఈ రుగ్మత రావడానికి కారణాలేంటి? దీని లక్షణాలు, ఆటిజం నుంచి చిన్నారులను బయటకు తీసుకొచ్చేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చూద్దాం.

-ఆటిజం రావడానికి గలకారణాలు...

- స్త్రీలు గర్భధారణ సమయంలో ఇన్ఫెక్షన్ ల బారిన పడడం, గర్భిణిగా ఉన్నప్పుడు తీవ్రమైన ఉద్వేగాలకు లోనుకావడం.
- మెదడు ఎదుగుదలకు తోడ్పడే జన్యువులు, అందులో స్రవించే సెరటోనిన్, డోపమిన్ వంటి రసాయనాలు తగినంత విడుదల కాకపోవడం.
- నెలలు నిండకుండా శిశువు పుడితే కూడా ఆటిజానికి గురయ్యే అవకాశాలు ఉంటాయి. అలాంటి పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు మరింత శ్రద్ధ వహించాలి.
- తల్లిదండ్రులు పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడపలేకపోవడం వల్ల కూడా ఈ ఆటిజం సమస్య వచ్చే అవకాశం ఉంటుంది.
- పిల్లలకు అదే పనిగా స్క్రీనింగ్ ( సెల్ ఫోన్, టీవీ ) చూపడం ద్వారా
- గర్భంగా ఉన్న తల్లి ఎక్స్ రే కు ఎక్స్ పోస్ అవడం వల్ల
- తల్లి గర్భం దాల్చిన సమయంలో, స్మోకింగ్, ఆల్కహాల్ సేవించడం ద్వారా
- పిల్లలు బరువు తక్కువగా పుట్టడం ద్వారా
- తల్లి గర్భం దాల్చిన సమయంలో టార్చ్ ఇన్ఫెక్షన్ అవ్వడం వల్ల
- తల్లి లేట్ వయసులో 35 సంవత్సరాల తరువాత గర్భం దాల్చడం వల్ల
- పిల్లవాడు పుట్టిన వెంటనే ఎడువక పోవడం
- పిల్లవాడికి యాంటీబయాటిక్స్ ఎక్కువగా ఇవ్వడం ద్వారా కూడా రావడానికి ఛాన్స్ ఉంటుంది.

-ఆటిజం లక్షణాలు...

- కళ్ళలోకి సూటిగా కొది సేపు కూడా చూడకపోవడం
- పేరుపెట్టి పిలిస్తే పలకపోవడం
- తనలో తాను నవ్వుకోవడం
- తనలో తాను మాట్లాడుకోవడం
- కారణం లేకుండ ఊరికే అరవడం , ఏడవటం
- ఒక దగ్గర కొద్ది సేపు కూడా కుర్చోవక పోవడం
- తన ఏజ్ పిల్లలతో కలిసి అడుకొకపోవటం
- తెలిసిన వక్తులు , బంధువులతో కలిసి ఉండకపోవడం
- తలిదండ్రులు, తెలిసిన వ్యక్తులను గుర్తు పట్టక పోవడం
- ఇతరులు నవ్వి నప్పుడు నవ్వకపోవడం
- ఒంటరిగ ఉండటానికి ఇష్టపడటం
- ఒకే వస్తువు తో పదే పధే అడటం
- తనకు తాను కొట్టుకోవడం , కొరుక్కోవడం, ఇతరులను తోయడం, కొట్టడం చేయడం
- చేతులను అదే పని గా ఊపడం లాంటివి చేస్తుంటారు.

-నివారణ చర్యలు...

- పిల్లలు వయసుకు తగట్టు ఎదుగుదల లోపించి ఉంటే వెంటేనే ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్ కలిసి తగిన సూచనలు సలహాలు పాటించాలి .
- 18 నెలల నుండి 36 నెలల మధ్య కాలంలో గుర్తించవచ్చు , ఎర్లీ గా పిల్లలకు థెరపీ చేయించడం ద్వారా కొంత ఉపశమనం కలుగుతుంది.
- ఇది 6 సంత్సరల లోపు %ప్తవతీఖుజూం% చేయించడం ద్వారా ఎక్కువ పలితం ఉంటుంది.
- మాటలకి సంబంధించి పిల్లవాడు మాట్లాడక పోతే స్పీచ్ థెరపీ చేయించడం
- బిహేవియర్ ప్రాబ్లమ్స్ తో ఉంటే బిహేవియర్ థెరపీ చేయించడం
-ఒక్కునల్( %శీఎిబజూఫఅశీఖుశ్రీ ప్తవతీఖుజూం%) చేయించడం ద్వారా
- స్పెషల్ ఎడ్యుకేషన్ ఇవ్వటం
- పేరెంట్స్ నిరంతరం పిల్లలకు ఎదో ఒకటి నేర్పిస్తూ ట్రైనింగ్ చేస్తే పలితం ఉంటుంది.– ఫుడ్ విషయం లో జిఎఫ్ సిఎఫ్ డైట్ పాటిస్తూ థెరపీ చేయించడం ద్వారా– దీనికి ఎలాంటి మందులు కూడా లేవు కనుక తల్లి దండ్రులు పిల్లలని నిరంతరం జనాలలో కలపడం , పార్కులకి, ఫంక్షన్లో తిప్పడం ద్వారా పిల్లల్ని దీని నుండి కాపాడుకోవచ్చు అని తెలిపారు.

# ఎన్నికలను పారదర్శకంగా పగడ్బందీగా నిర్వహించాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



నారాయణపేట టౌన్ మే06(వుదయం ప్రతినిధి) ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. పి. ఒ లు సహాయ పి ఓ, ఓ. పి. ఓ లకు ఎన్నికల నిర్వహణ, ఈ .వి.యం ల పై నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఒక్కో తరగతి గదిలో కొంత మంది పి. ఒ, సహాయ ఏ.పి. ఒ. ఓ. పి. ఓ లకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ రోజున పాటించాల్సిన బాధ్యతలు, చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ అవగాహన కల్పించారు.అందరూ ఫారం 12ఏ ఇవ్వాలన్నారు.17సి పై బి. యల్.ఏ సంతకం తీసుకోవాలన్నారు.డబుల్ చెక్ చేసుకోవాలని,రెండు బ్యాలెట్ లు ఉన్నాయని తెలిపారు.హ్యాండ్ బుక్ చదుకోవాలి, మాక్ పోల్ నిర్వహించాలన్నారు.13 న ఉదయం 7నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ ఉంటుందన్నారు. ఈ.వి.యం ల నిర్వహణ లో కానీ, వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న అనుమానం వచ్చినా ఇక్కడే మాస్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున మాత్రం ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని తెలిపారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు వస్తె సెక్టోరియల్ అధికారులకు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ జరిగే విధానం ను తనికి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నార

# ఎంపీ అభ్యర్థి ఎంపీ కవిత గెలుపు కోసం విస్తృత ప్రచారం.

## ఓడిసిఎంఎస్ చైర్మన్, ఎంపీపీ.





ఖానాపురం ,మే 06(వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి ఎంపీ మాలోతు కవిత గెలుపు కోసం మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సలహా సూచన మేరకుమండలంలోని మనుబోతులగడ్డ, బండమీదిమామిడితండా, కొత్తూరు, రాగంపేట, ధర్మారావుపేట గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిందని రోజుకో కొత్త డ్రామా ఆడుతున్నారని ప్రజలకు వివరిస్తూ ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కూలీలను గ్రామస్తులను నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్, మాజీ సర్పంచులు వల్లెపు సోమయ్య, భాషబోయిన ఐలయ్య, సొసైటీ డైరెక్టర్లు ఆబోతు అశోక్ యాదవ్, సొంటి లక్ష్మణ్, నాయకులు తేజావత్ బాలు, బుస అశోక్, జేరిపోతుల వెంకటేశ్వర్లు, జాటోత్ రమేష్, వెన్ను పూర్ణ చందర్, దుగ్యాల రాజేశ్వర్ రావు, సిరిపోతుల వీరస్వామి, కోరె రాము, శ్యామేల్, భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యం.

## జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి.





ఖానాపురం ,మే 06(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికునివలె పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు తెలిపారు. మండలంలోని అశోక్ నగర్, అయోధ్యనగర్ గ్రామాల్లోని ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ ఓటు వేస్తే రాహుల్ గాంధీకి ఓటు వేసినట్లునని ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు తెలుపుతూ, విస్తృతంగా ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏల్డి శ్రీనివాస్, జాడి అచ్యుతం, గట్టి సారంగపాణి, ప్రవీణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

## మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి

. రాయపర్తి మే 6( వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోని పట్టణాలు గ్రామాలు కెసిఆర్ హయాంలోనే అభివృద్ధి చెందాయని బి ఆర్ఎస్ మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. రాయపర్తి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ కూలీలతో స్థానిక నాయకులతో కలిసి బి ఆర్ఎస్ పార్టీ అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవ కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను ఎంపీగా గెలిపించుకొని పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వచ్చాకే విద్యుత్ కోతలు తాగునీటి సమస్య తలెత్తయని చెప్పారు.

సాగునీరు లేక పంటలు ఎండిపోయాయని అన్నారు. గతంలో కేసీఆర్ పాలనలో రైతులకు సకాలంలో రైతుబంధు రుణమాఫీ నిరంతరం కరెంటు ఇచ్చేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పోగులకొండ వేణు,




గారే నరసయ్య , మైస వెంకటేశ్వర్లు , పురం అనిల్, చిన్నాల ఉప్పలయ్య ,బండి లింగయ్య, ఎర్రబోయిన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ.



కోమురం భీమ్ అసిఫాబాద్, ,మే 06(వుదయం ప్రతినిధి): పెంచికల్ పేట్ మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన, సు%శీ%పుటం. బాపు గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా ,బాధిత కుటుంబ సభ్యులను , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, ఇంఛార్జి రావి. శ్రీనివాస్ సోమవారం పరామర్శించి ,సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్, ఉపాసి. సంజీవ్, బోయిరే. బండయ్య కో అప్షన్ సభ్యుడు, సాజిద్, రమేశ్, లాంచు,అనిల్, కొండయ్య ముజ్జు తదితరులు ఉన్నారు

# పల్నాటి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపి లో చేరిక



కేతపల్లి మే 7 (వుదయం విలేఖరి) కేతపల్లి మండల కొత్తపేట గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్నాటి వెంకట్ రెడ్డి ఈరోజు భారతీయ జనతా పార్టీలో రాష్ట్ర నాయకులు యానాల శంకర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించడం జరిగింది. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.భువనగిరి బిజెపి పార్టీ అభ్యర్థి డాక్టర్ బూర నరసయ్య గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందాలని అని అన్నారు కార్యక్రమంలో.

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ శ్రీనివాస గౌడ్ చెరుకు రోశయ్య గుండ్ల పెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

దేవరకొండ, ,మే 06(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్, కో–ఆప్షన్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ నివాసంలో తేనేటీ విందులో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి



గద్వాల మే 6 (వుదయం ప్రతినిధి) గద్వాల జిల్లా కేంద్రంలోని ఈనెల 13వ తేదిన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ నివాసంలో తేనేటీ విందుకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జరగబోయే పార్లమెంట్ ఎన్నికల విషయాలు తదితర విషయాలపై మున్సిపల్ చైర్మన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చర్చించటం జరిగింది. అందరూ బాగా కష్టపడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మల్లురవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూసుఫ్, తిమ్మోజీ, కోటేష్, స్వామినాయుడు, రంజిత్ క్రాంతి, జనార్దన్ రెడ్డి, వడ్డేకృష్ణ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# నక్కలపల్లి మాజీ సర్పంచ్ బీజేపీలో చేరిక



గద్వాల మే 6 (వుదయం ప్రతినిధి)గద్వాల పట్టణం డికె బంగ్లాలో అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం నక్కలపల్లి గ్రామమాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి కండువ వేసుకోవడం జరిగింది. టీ. మహీందర్ అనుచరులతో బిజెపి జిల్లా అధ్యక్షుడు %ం%.రామచంద్రారెడ్డి, ఎర్రవల్లి మండల జగదీష్ మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్లా ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో జాయిన్ కావడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ గత పది సంవత్సరాల నుంచి చేసిన అభివృద్ధిని చూసి, రామ మందిర నిర్మాణం, పేదలకు ఉచిత బియ్యం వంటి అభివృద్ధి పనులను చూసి ఈరోజు బిజెపి పార్టీలో జాయిన్ అవ్వడం జరుగుతుంది. ఈ జాయిన్ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ మధు, శ్రీనివాసులు, విజయ్, మద్దిలేటి, రాముడు, రవి, గోపాల్, సీతారాములు నక్కలపల్లి బూత్ అధ్యక్షుడు రాకేష్ మునగల బూత్ అధ్యక్షుడు కురువ నాగేంద్ర పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎగ్బోటి, జిల్లా ఉప అధ్యక్షులు కేకే రెడ్డి, రాష్ట్ర ఎస్సి మోర్చా కార్యవర్గ సభ్యులు మాదన్న, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ తిరుమల్, అలంపూర్ నియోజకవర్గ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ మే 6 (ఆవుద యం ప్రతినిధి) క్రీడల్లో గెలుపు ఓటమి లు సమానంగా స్వీకరించాలని గ్రామీణ స్థాయి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని క్రీడలతో మానసికోలాసంతోపాటు స్నేహ బంధాలు ఆ లపడతాయని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని రాచూరు గ్రామంలో ఆర్ పి ఎల్ క్రికెట్ పోటీలను టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ఆయన ప్రారంభించారు నిర్వాహకులు గోకమల రాజు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా సల్మానించారు కార్యక్రమంలో నాయకులు పుట్ట రాంరెడ్డి, ఐజాక్, గుత్తి వెంకటయ్య కిషన్ ప్రసాద్, రమేష్ తోపాటు పలువురు నాయకులు. వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు

# ఈసారి బిజెపికి చార్ సౌ ఫార్ లక్ష్యంగా పనిచేయాలి



నారాయణపేట టౌన్ మే06(వుదయం ప్రతినిధి) ఈ సారి బిజెపి కి లోకసభ ఎన్నికల్లో 4వందలకు పైగా సీట్లు దక్కేలా ప్రతి కార్యకర్త పని చేయాలని బిజెపి జాతీయ వ్యవహారాల ఇంచార్జి జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్.సంతోష్ పిలుపు నిచ్చారు.సోమవారం నారాయణపేట లో జిల్లాస్థాయి బూత్ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్నదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ పార్టీ ల మధ్య పోటీ నెలకొందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలుపుకో లేదన్నారు. పైగా ప్రజల దృష్టి మళ్లించేందుకు రిజర్వేషన్లపై రాద్దాంతం చేస్తున్నాదని మండిపడ్డారు. దీనిని కార్యకర్తలు ధీటుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో బిజెపికి మంచి వాతావరణం ఉందని దానిని అందిపుచ్చుకుని రాష్ట్రంలో అత్యధిక ఎంపి సీట్లు గెలుచుకోవడం ఈ సారి చార్ సో పార్ బిజెపి లక్ష్యం నెరవేర్చాలని అన్నారు. వారం రోజులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, రతంగ్ పాందురెడ్డి,నాయకులు ప్రదీప్ కుమార్ గౌడ్,శ్రీనివాసులు,రఘు రామయ్య గౌడ్ తదితరులు

# ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలు



శాయంపేట మే 6 (వుదయం ప్రతినిధి):ఈ కార్యక్రమంలో పెద్ద కోడపాక గ్రామకమిటి,గ్రామ అద్యక్షులు వల్లెబోయినా శ్రీనివాన్,గ్రామ కార్యదర్శి మందశంకర్, ఎక్స్ ఎంపిటీసీ-1 మాచర్ల మంగమ్మరవి, ఎంపీటీసీ 2 వావిలాల గోపాల ప్రసాదౌ మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నుండి తన అనుచరులు 30 మంది బి ఆర్ ఎస్ కార్యకర్తలు చేరారు మరియు శాయంపేట మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోగిల సుకుమార్,ఎస్సీ సెల్ మండల అద్యక్షులు కొగిల జగన్ ,కాంగ్రెస్ నాయకులు రెనుకుంట్ల తిరుపతి,పైండ్ల చంద్రమౌళి, బొద్దుల మొగిలి,కోగిల మహేందర్, రేనుకుంట్ల శివసుమన్,
మంద సదయ్య, కొగిల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 30 సం. పైబడిన వారికి స్క్రీనింగ్ చెయ్యాలి

## ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు



గద్వాల మే 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము రాజోలి, వడ్డేపల్లి ఆఫీసర్ డాక్టర్ మధుబాబు ఆధ్వర్యంలో సోమవారం ఎన్సిడి రివ్యూ, ఆబా లింకింగ్ కొరకు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు ఎన్సీడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, ఎమ్విహెచ్ఏ (ఎఫ్)లకు, ఎమ్ఎల్ హెచ్,పి డాక్టర్స్ స్టాఫ్ సూపర్ వైసర్స్ స్టాఫ్ తొ సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి ఎన్సీడీకి సంబంధించిన స్క్రీనింగ్ విషయాలు తెలిపారు. త్వరగా బిపి, షుగర్ వారికి ఆబా లింకింగ్ చేయాలని, ఫాలోఅప్ చేయాలని సరైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.త్వరలో 30 సంవత్సరములపై బడిన వారందరికీ స్క్రీనింగ్ క్వాలిటీ చేయాలని, వారంలో మూడు రోజులు రోజు 30 మంది క్యాన్సర్ స్క్రీనింగ్ చాలా జాగ్రత్తగా నిర్వహించి వ్యాధిగ్రస్తులను నిర్ధారించి ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి స్టాఫ్, సిహెచ్వో షబ్బీర్ హుస్సేన్, సూపర్వైజర్లు ఉలిగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రచార రథాన్ని అడ్డుకున్న మన్నెవారి పల్లి గ్రామస్తులు...



అచ్చంపేట 2024 మే06 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా... నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాలో అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి గ్రామానికి సోమవారం మధ్యాహ్నం తరువాత ప్రచారానికి వెళ్లిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రచారాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. గత ఎన్నికల ముందు ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టులు భాగంగా మన్నె వారి పల్లి గ్రామానికి చెందిన రైతుల భూములు కోల్పోవడంతో వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా ప్రజలకు ఆరండ్ ఆర్ ప్యాకేజీని అందజేస్తామని హామీ ఇచ్చారని కానీ ఆ హామీ ఏమాత్రం నెరవేర్చలేదని మమ్ములను మోసం చేశావని మల్ల ఎందుకు మా గ్రామానికి ప్రచారానికి వచ్చావని నిరసన వ్యక్తం చేస్తూ ప్రచార రథాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు.

ఇరు పార్టీల మధ్య తోపులాట ఉద్రిక్తత...

బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రసంగిస్తుండగా బిఆర్ఎస్, ఓకాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్యన ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితి చేయి దాటి పోవడంతో ముందే గమనించిన పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు పార్టీల వారిని సముదాయించారు. తదుపరి గువ్వల బాలరాజు ప్రచారం నిర్వహిస్తూ తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని ప్రాణం పోయినా సరే ప్రజల తరఫున కొట్లాడుతానని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని ప్రజా సమస్యలను పార్లమెంటులో మీ గొంతుకగా వినిపియాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని అన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ కో ఆర్డినేటర్, బయ్యారం మాజీ ఎంపీపీ కిషన్ నాయక్ ను సన్మానించిన ఎమ్మెల్యే

**కోరం కనకయ్య.**



బయ్యారం ,మే 06(వుదయం ప్రతినిధి): ఏఐసీసీ చేత మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్,లీగల్ హ్యూమన్ రైట్స్ ఆర్ టి ఐ డిపార్ట్మెంట్ గా ఎన్నిక కాబడిన బయ్యారం మాజీ ఎంపీపీ , మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుగులోత్ కిషన్ నాయక్ కి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య షాలువాతో సన్మానం చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో బయ్యారం పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బయ్యారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్,రాసమల్ల నాగేశ్వర రావు,కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం సురేందర్,గోచికొండ సత్యనారాయణ పాల్గొన్నారు.

# నర్సంపేట భారతీయ జనతా పార్టీ జన సభ విజయవంతం.

## వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.





నర్సంపేట ,మే 06(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, నర్సంపేట జనసభ కు ముఖ్యఅతిధిగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి విచ్చేస్తున్న సందర్భంగా వారిని హెలిప్యాడ్ వద్ద ఘనస్వాగతం పలికి వారితో కలిసి జనసభ లో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఐదు నెలల కాలంలోనే పది సంవత్సరాల వ్యతిరేకత వచ్చిందని, ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిందని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేది లేదు సచ్చేది లేదని అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ సీఎం రేవంత్ రెడ్డి అయితే రాహుల్ గాంధీ రాంగ్ గాంధీ అయ్యారని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలల్లో గృహ జ్యోతి పథకం పాక్షికంగా అమలైందని, మిగిలిన 5 గ్యారెంటీలు అమలు కాలేదన్నారు. ఇదిలా ఉంటే సీఎం రేవంత్ రెడ్డి ఐదు గ్యారెంటీలను అమలు చేసినట్లు, రాహుల్ గాంధీ 6 గ్యారెంటీలు అమలు చేసినట్లు తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఓట్లు దండుకున్న కాంగ్రెస్ నాయకులు హామీల అమలులో విఫలమైనందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమలు కానీ హామీలను అమలైనట్లు ప్రకటించిన రాహుల్ గాంధీ మాటలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలన్నారు. మహిళలకు రూ.2500, పెన్షన్ రూ. 4వేలకు పెంపు, రైతు భరోసా, చేయూత,

యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు ఇలా ఆరుగ్యారెంటీల అమలు పై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్రమోది చేస్తున్న అనేక కార్యక్రమాల గురించి వివరిస్తూ భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, బీజేపీ పదేళ్ల పాలనలో అన్ని రంగాల్లోనూ పురోగతి సాధించి దేశం అభివృద్ధిలో అగ్రభాగానికి చేరిందని అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన చరిత్ర ప్రధాని మోదీదని, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని కావున ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్ ని గెలిపిచాలని మరోసారి మోడీని ప్రధానమంత్రి చేయాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి శ్రీ పుష్కర్ సింగ్ దామికి జ్ఞాపిక అందజేసి గజమాలతో సత్కరించారు.

# చేనేత రంగాన్ని ఆదుకునేందుకు కేసీఆర్ విశేషంగా కృషి చేశారు

దుబ్బాక, మే 06(వుదయం ప్రతినిధి): చేనేత రంగాన్ని ఆదుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విశేషంగా కృషి చేశారని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు డాక్టర్ సతీష్ అన్నారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన పద్మశాలి ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 43 ఏళ్లుగా పద్మశాలి సామాజిక వర్గం కేసీఆర్, హరీశ్ రావులకు అండగా ఉన్నారని గుర్తు చేశారు.

# సమానత్వాన్ని చూపేది కాంగ్రెస్

నర్సాపూర్, ,మే 06(వుదయం ప్రతినిధి): మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సంగారెడ్డిలోని బ్రీమ్, హాస్నో ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్, డిసిసి అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యా నారాయణతో కలిసి చర్చిలో క్రిస్టియన్ మైనారిటీలను కలిశారు. ఈ సందర్భంగా ఫాదర్ బ్రదర్ జార్జ్ అభ్యర్థి మధుతో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు..


# బాధిత కుటుంబాన్ని పరామర్శ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి



రాయపర్తి మే 6 (వుదయం ప్రతినిధి ): మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ నాయకులుగంగారపు శ్రీను ఇటీవల ఆనారోగ్యంతో మరణించగా వారి కుంటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డి సిరికొండ కృష్ణారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు రాపాక సోమ్మయ్య నాయకులుచిట్యాల వెంకన్న, వేల్పుగొండ సతీష్, భూడిద మహేష్,కందుకూరీ కుమార్, యాకయ్య, గు%శీ%డపెల్లి మధు, చిట్యాల యాక్కయ్య, ఎండీ నాసర్,కందుకూరీ భూచ్చయ్య, అనుముల భూచ్చి రేడ్డి,ఎండీ ఖాజా మియా, కత్తి నరేష్, మరియు స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్షన్స్ కు వసతులు పెంచండి...

**ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ ఫోరం వినతి...**



కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో 12, 13వ తేదీలలో పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండు వేసవి లో పోలింగ్ నిర్వహణ నిమిత్తం ఎలక్షన్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పోలింగ్ స్టేషన్స్ వద్ద పోలింగ్ ఆఫీసర్లకు ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ఫోరం ఫర్ టీచర్ రైట్స్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రావికంటి పవన్ కుమార్ ఎలక్షన్ కమిషన్ ను కోరారు ఎలక్షన్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పోలింగ్ కేంద్రాలలో అత్యధిక వేడిని తట్టుకునేందుకు కూలర్లు చల్లని నీరు మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బందుల దృష్ట్యా పోలింగ్ నిర్వహణ సామాగ్రిని ఆఫీసర్లను పోలింగ్ స్టేషన్లకు చేరవేసేందుకు ఎక్కువ వాహనాలను ఏర్పాటు చేయాలని రాత్రి పోలింగ్ మెటీరియల్ రిసీవింగ్ సెంటర్ ల వద్ద ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని పవన్ కుమార్ విన్నవించారు మండు వేసవి దృష్ట్యా పోలింగ్ ఆఫీసర్స్ రెమ్యూనరేషన్ పెంచాలని పవన్ కుమార్ ఎలక్షన్ కమిషన్ కు విన్నవించారు ఈ సమావేశంలో ఫోరం ప్రతినిధులు నల్లూరి జితేందర్ రెడ్డి దాచేపల్లి వేణు ఉల్లోజు రమేష్ గంగిడి మల్లారెడ్డి చంద్రమోహన్ రెడ్డి వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మి నర్సింహా స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

సనత్నగర్,,మే 06(వుదయం ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ హెచ్ఎల్ కాలనీ నల్లగుట్ట లక్ష్మి నర్సింహా స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ నేత, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ బ్రహ్మోత్సవాల కర పత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని నరసింహస్వామి కృపకు పాత్రులు కావాలని వారు అన్నారు.

# ఉప్పుగూడలో నూరుద్దీన్ ఒవైసీ ప్రచారం

చంద్రాయణగుట్ట,,మే 06(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని ఉప్పు గూడ డివిజన్లో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కుమారుడు నూరుద్దీన్ ఓవైసీ సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ ఫహద్, మాజీ కార్పొరేటర్ సమద్ బిన్ అబ్దాద్ తో కలిసి తాళ్లకుంట, ఫుల్ బాగ్, నషెమాన్ నగర్ లలో తిరుగుతూ గాలిపటం గుర్తుకు ఓటు వేసి మజ్లీస్ ను గెలిపించాలని ఓటర్లను కోరారు.

# నల్లగొండ పట్టణంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నాగార్జునసాగర్, మే 6(ఎ.ఎం.ఎస్): నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ నల్గొండ పట్టణంలోని పలు వార్డులలో కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తూ ఓట్లు అభ్యర్థించారు. పట్టణంలోని పలు వార్డులలోని అన్ని కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం.





కోమురం భీమ్ అసిఫాబాద్,,మే 06(వుదయం ప్రతినిధి): పెంచికల్ పేట్ మండలంలో సోమవారం రోజున , కొండపల్లి, లోడ్పల్లి, ఎల్లూర్, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఇంఛార్జి, రావి. శ్రీనివాస్, ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగిందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, కాంగ్రెస్ పార్టీ, పార్లమెంట్ అభ్యర్థి, ఆత్రం. సుగుణ, గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త ,పనిచేసి, ఆదివాసీ మహిళ బిడ్డను , పార్లమెంట్ కు అత్యధిక మెజార్టీతో, చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేరికలు.కొండపల్లి, నుండి బీజేపీ, కార్యకర్త, ఉష్ణ బోయిన , సాయి కృష్ణ, రాములు, ఎల్లూర్ నుండి, సుమారు, 50,మంది , బీ,ఎస్.పి , బీజేపీ, బీ.ఆర్.ఎస్, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, రావి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో, చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న వారిలో, జాడి. శ్రీనివాస్, గోమాస్, రాజన్న, జాడి.మనోజ్, దుర్గం. సోమయ్య, జాడి.అరుణ్, దుర్గం.రవీందర్, దుర్గం.నగేష్, సిర్పూర్. శంకర్, జాడి.బాపు, దుర్గం.మల్లయ్య, గోమాసి, దేవాజి, సుంపుటం. గాంధీ, జాడి.శీల, జాడి.శివరాం, మరియు యువకులు, చేరారు.ఆయన వెంట, మాజీ సర్పంచ్ లు, ఉపాసి.సంజీవ్, జాజిమొగ్గ. శ్రీనివాస్, పాలే. సుధాకర్, దుర్గం.రాజన్న, కో అప్షన్ సభ్యుడు సయ్యద్, సజీద్, నాయకులు చౌదరి. తిరుపతి, బోయిరె. బండన్న, రౌతు. పెంటయ్య, కటేల.బీమయ్యా, పాగిడే. అనిల్, ఎల్కారి. లచ్చన్న, ముజ్జు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి "రీ "ఎంట్రీ ఇచ్చిన సల్మాన్

## మంత్రి సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిక






కొత్తగూడ మే 06(వుదయం ప్రతినిధి ):విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు ఉన్న సల్మాన్ ఇంటర్ ప్రథమ సంవత్సరంలోనే అప్పటి ఉమ్మడి కొత్తగూడ మండలానికి పొదెం వీరన్న నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ సంఘమైన ఎన్ ఎస్ యూ ఐ ను మండలం లో స్థాపించి ,పార్టీ ఆదేశానుసారం ఎన్ఎస్ యూ ఐ మండల అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టి విద్యార్థి సమస్యల పట్ల సంఘం బలోపేతం పట్ల కృషి చేస్తున్న సమయంలో , అప్పటి పార్టీ బాధ్యులు, మరియు అధిష్టానం సల్మాన్ ను గుర్తించి, యూత్ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు బాధ్యతలను సల్మాన్ కు అప్పగించింది. యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పోరిక సాయి శంకర్ నేతృత్వంలో అత్యధిక సభ్యత్వాల నమోదు చేపట్టినందుకు ఆనాడు ఉన్న ఎలక్షన్ కంటెస్టెడ్ సిస్టం లో భాగంగా సల్మాన్ పాషకు ములుగు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై, అదేవిధంగా మరో రెండు సంవత్సరాల తర్వాత మళ్లీ యువజన కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్ష అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమించింది. ఇలా నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేత బలోపేతం మరియు పార్టీ కార్యక్రమాల మీద ప్రత్యేక దృష్టి పెట్టి అధిష్టానం దృష్టిలో ఒక మంచి యువ నేతగా పేరు తెచ్చుకోవడం జరిగింది. తదుపరి కొన్ని అనివార్య కారణాలవల్ల పార్టీ కార్యక్రమాలకు మరియు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉన్న సల్మాన్, గత కొన్ని ఏళ్లుగా మీడియా రంగంలో పనిచేస్తూ ఐజేయు అనే ఒక మీడియా జర్నలిస్ట్ యూనియన్ ను ఏర్పాటు చేసి ప్రస్తుతం కొత్తగూడ మండల అధ్యక్ష పదవిలో ఉన్న సల్మాన్ , సోమవారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ పార్లమెంటు సన్నాహక సమావేశంలో మంత్రి సీతక్క, పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఆధ్వర్యంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. ప్రస్తుతం మహబూబాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ కి పోటీ చేస్తున్న బలరాం నాయక్ కి అత్యంత సన్నిహితుడిగా ఇటు మండలంలో మరియు ములుగు నియోజకవర్గ స్థాయిలో కూడా తెలిసిన విషయమే.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపు ఖాయం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్



-వెల్దండ మే 6 (వుద యం ప్రతినిధి) మండల పరిధిలోని బొల్లంపల్లి చల్లపల్లి ఈథమ్మ బండ తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు చేత గుర్తుకు ఓటు వేయాలని సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడారు.రాష్ట్రంలో కేంద్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లూరు రవికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే సంక్షేమ పథకాలు అందుతా యని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూపతి రెడ్డిపర్వత్ రెడ్డి ఎంపీటీసీ వెంకట్ రెడ్డి జయ ప్రకాష్ జంగయ్య యాదవ్ సురేందర్ రెడ్డికృష్ణా ముదిరాజ్ రాములు ఎండీ అలీ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు...



శాయంపేట మే 6 (వుదయం ప్రతినిధి): భూపాలపల్లి జయశంకర్ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడ పాక మాజీ ఎంపీటీసీ వావిలాల వేణుగోపాల ప్రసాద్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 100 మంది కార్యకర్తలు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాధనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ బిజెపి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని వరంగల్ పార్లమెంటు ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి కడియం కావ్యని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత మనందరిది ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయంలో భాగస్వాములు కావాలని పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో వావిలాల వేణుగోపాల ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ గ్రామ అధ్యక్షులు పల్లబోయిన శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి మంద శంకర్ మాజీ ఎంపీటీసీ మాచర్ల మంగమ్మ రవి, శాయంపేట మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోయిల సుకుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోకిల జగన్ కాంగ్రెస్ నాయకులు రేణికుంట్ల తిరుపతి పైండ్ల చంద్రమౌళి బొద్దుల మొగిలి కోగిల మహేందర్ రేణుకుంట్ల శివ సుమన్ మందసదయ్య కోగిల కుమారస్వామి పెద్దకోడె పాక ఉప సర్పంచ్ గట్టు రవి తడుక సుధాకర్ ఐలు సుగుణాకర్ గౌడ సంఘం నాయకులు తడక ఈశ్వరయ్య తడక తిరుపతి ఐలు సురేందర్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మోడీ సర్కార్ ఏర్పాటుతో అన్ని వర్గాల ప్రజలకు మేలు...







జగిత్యాల మే 06 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రాయికల్ మండలం సింగరావుపెట్ అయోధ్య రాజ్ నగర్ గ్రామాలలో స్థానిక గ్రామస్తులు మహిళలతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి సమావేశమయ్యారు ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలు మోసం చేస్తుందని 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీలు ముందుకు కదలడం లేదన్నారు రైతులకు ఎకరాకు 15 వేలు రూపాయలు రైతు భరోసా అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని మాట తప్పిందని రైతు డిక్లరేషన్ యూత్ డిక్లరేషన్ కొత్త మాటలేనని రెండు నెలల పాలనలో తేలిపోయిందన్నారు ప్రధాన నరేంద్ర మోడీ పీఎం కిసాన్ సామాన్య ద్వారా 40 లక్షల మంది అన్నదాతలకు ఏడాదికి 6000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారని మహిళా సంఘాలకు 10 లక్షల రూపాయలు విలువ చేసే డ్రోన్లు రెండు లక్షల కే పంపిణీ ఆ రెండు లక్ష రూపాయలు కూడా పావలా వడ్డీ రుణం రైతులకు అద్దెకివ్వడం ద్వారా ఆదాయం చేకూరుతుందన్నారు స్వయం సహాయక సంఘాల సభ్యులకు పీఎం ఫార్మలైజేషన్ ఆప్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ ద్వారా ఎలాంటి విద్యార్హత లేకుండా 10 లక్షల రూపాయల వరకు రుణాలు అసలు మొత్తం 35 శాతం సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం ఎండగడుతూ భారతీయ జనతా పార్టీ నిజాంబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను అత్యధిక మెజారిటీతో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది ఈకార్యక్రమంలో రాయికల్ మండల బిజెపి అధ్యక్షులు అన్నవేని వేణు మండల ఉపాధ్యక్షులు పశుపునూరి శ్రీనివాస్ ఉపసర్పంచ్ ఏనుగు రవి బూత్ అధ్యక్షులు ధర్మరాజు జితేందర్ పుప్పాల రాజిరెడ్డి తాళ్లపల్లి శ్రీరామ్ కంచర్ల అంజన్న జలపతి రాజు బిజెపి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# గోదావరి జలాలను కొత్తగూడ గంగారం మండలాలకు అందించడమే నా లక్ష్యం

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క), మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బల రాం నాయక్




కొత్తగూడ మే 06(వుదయం ప్రతినిధి ):మారుమూల ప్రాంతంలో ఉన్న వెనకబడిన మండలాలైన కొత్తగూడ, గంగారం అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క)అన్నారు. ఏజెన్సీ మండలాలైనా కొత్తగూడ గంగారం మండలాలకూ సాగు నీరు అందించడం నా లక్ష్యం అని మరింతగా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలనీ మంత్రి సీతక్క అన్నారు.సోమవారం రోజున మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడ మండల కేంద్రం లో మంత్రి సీతక్క పర్యటించారు. ముందుగా శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయంలో ప్రత్యేక దర్శనం నిర్వహించుకుని గుంజేడు నుండి కొత్తగూడా సభా ప్రాంగణం వరకు సుమారు ఐదు వందల నుండి వెయ్యి మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహా సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బల రాం నాయక్ హాజరై మాట్లాడుతూ మోడీ దేవుళ్ళను గుళ్లను నమ్ముకుంటే కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్ముకుందనీ, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని,బిజెపి ప్రభుత్వము అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని గ్రామ గ్రామాన జెండాలు పంచితేనె అభివృద్ధి కాదని సంక్షేమ పథకాలను ప్రజలకు చేకూర్చినప్పుడే అభివృద్ధి జరుగుతుందనీ అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, పంట నష్టపరిహారం,108 లాంటి సంక్షేమ పథకాలను ప్రతి పేద కుటుంబానికి అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని అన్నారు.బిజెపి ప్రభుత్వం మతతత్వ రాజకీయా విధానాలను ప్రోత్సహిస్తూ రాజకీయ కుట్రలు పొందుతున్నారని అన్నారు. 10 సంవత్సరాలు అధికారం చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి శూన్యమని నాటి కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఏమి లేదని,వచ్చిరాని పథకాలతో కాలయాపన చేస్తూ గద్దె నెక్కి కోట్లకు కోట్లు కుమ్ముకున్నారని మండిపడ్డారు. కొత్తగూడ గంగారం మండలాల ప్రధాన సమస్య రెండు పంటలకు గాను సాగునీరు అందించడం. దీని పట్ల పక్క ప్రణాళికలు తయారు చేశామని ఎన్నికల అనంతరం తప్పకుండా ఈ కొత్తగూడ గంగారం ప్రాంతాలకు సాగునీరు అందించి తీరుతామని అన్నారు.నాటి నక్సలైట్ ఉద్యమ జీవితం నుండి నేటి రాజకీయ జీవితం వరకు నాకు ఈ ప్రాంత ప్రజలతో నాకు విడదీయలేని బంధం ఏర్పడిందని ఈ ప్రాంత ప్రజలకు ఏ అవసరం వచ్చినా, కష్టం వచ్చిన తీర్చే బాధ్యత నాదని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రధాన సమస్య పోడు భూముల సమస్య,రోడ్ల సమస్య, ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధికి అడ్డంకులా ఫారెస్ట్ క్లియరెన్స్ లేకపోవడంతో అనేక గ్రామాలకు రోడ్డు మరమ్మత్తులు, నిలిచిపోయాయి.అదే విధంగా గిరిజనేతరులకు పట్టాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి తప్పకుండా వారికి కూడా పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తామని తెలిపారు.తప్పకుండా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఫారెస్ట్ క్లియరెన్స్ చేసి ఏజెన్సీలో ప్రతి గ్రామ గ్రామాన గల్లి గల్లిన రోడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు. కావున కేంద్రంలో కాంగ్రెస్ రావాలంటే బలరాం నాయక్ ను గెలిపించాలని బలరాం నాయక్ గెలిపిస్తే రాహుల్ గాంధీని గెలిపించినట్టేనని మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ గెలుపుకై కార్యకర్తలు సైనికుల పని చేయాలనీ కార్యకర్తలకు ప్రజలకూ పిలుపునిచ్చారు.అదే విధంగా కొత్తగూడ మండలానికి చెందిన బిఆర్ఎస్ బిజెపి నాయకులు బిఆర్ఎస్, బిజెపిలకూ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.విరికి మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరి చల్లా నారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా నాయకురాలు రాధా బాయ్, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ డా,, అనిల్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కందిమల్ల మధు సుధన్ రెడ్డి, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి,వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య,ఎంపీటీసీ హలవత్ సాలూకి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరియు మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి విభాగం, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలన జరపాలి

## మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ శశాంక

## కీలక సూచనలు చేసిన జనరల్ అబ్జర్వర్ రాజేందర్ కుమార్ కటారియా





రంగారెడ్డి జిల్లా ,మే 06(వుదయం ప్రతినిధి): ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం 7.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, ఏజెంట్ల సమక్షంలో ఉదయం 5.30 గంటలకే మాక్ పోల్ ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఒకవేళ ఏజెంట్లు ఎవరూ హాజరు కాని పక్షంలో 15 నిమిషాలు వేచి చుసిన మీదట మైక్రో అబ్జర్వర్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మాక్ పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలూ ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. ఎక్కడైనా సాంకేతిక లోపాల వల్ల ఈ.వీ.ఎం లు పని చేయకపోతే, వాటి స్థానంలో వేరే ఈ.వీ.ఎం లను ఎలా అమరుస్తున్నారు అన్నది పరిశీలన చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్ లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని కలెక్టర్ సూచించారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఉదయం 7.00 గంటలకు పోలింగ్ ప్రారంభమై, సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఆరు గంటల లోపు పోలింగ్ కేంద్రం లోనికి వచ్చిన ఓటర్లు ఇంకను మిగిలి ఉంటే, వారిని వరుస క్రమంలో నిలబెట్టి చివరి నుండి ముందు వరుసలో ఉన్న ఓటరు వరకు క్రమ సంఖ్య చీటీలు అందించి పోలింగ్ జరిపించాల్సి ఉంటుందన్నారు. ఈ అంశాలన్నింటినీ మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగ్రత్తతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను చక్కగా అవగాహన చేసుకుని సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీత, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐ కి వినతి పత్రం సమర్పించిన రాష్ట్ర హెచ్ఆర్డీఏ ఐఎంఏ డాక్టర్స్ కౌన్సిల్ మెంబర్స్...



కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఫర్నిచర్ ధ్వంసం చేసి వైద్యుని పై దాడి చేసి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ సోమవారం రాష్ట్ర హెచ్ఆర్డీఏ ఐఎంఏ డాక్టర్స్ కౌన్సిల్ మెంబర్స్ అందరూ కలిసి కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు ఈకార్యక్రమంలో రాష్ట్ర హెచ్ ఆర్ డి ఏ ఐఎంఏ డాక్టర్స్ కౌన్సిల్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు

## గుర్తుతెలియని పసికందు లభ్యం



జన్నారం,మే 6(వుదయం ప్రతినిధి) గుర్తుతెలియని పసికందు లభించిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.జన్నారం మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీలో అప్పుడే పుట్టిన ఆడ శిశువును చెత్తకుండిలో పడేయగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా ఆసుపత్రి తరలించి చికిత్స చేయించారు. చిన్నారికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు.ఆ పసికందును చెత్తకుప్పలో పడేయడం మానవత్వం మంటల్లో కలిసిపోతుందంటూ చిన్నారి తల్లిదండ్రులు పాపను తీసుకెళ్లాలని స్థానిక ప్రజలు అంటున్నారు.ఈ విషయంపై స్థానిక ఎస్సై ని వివరణ కోరగా వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు.

## ఎస్ఐకి వినతి పత్రం సమర్పించిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది...



కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఫర్నిచర్ ధ్వంసం చేసి వైద్యుని పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడే(మే07న) ఖమ్మానికి విక్టరీ వెంకటేష్ రాక...!




ఖమ్మం మే 06 (వుదయం ప్రతినిధి):::సినీ హీరో విక్టరీ వెంకటేష్ ఈ నెల 7వ తేదీన మంగళ వారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న రామసహాయం రఘు రాం రెడ్డి కి వియ్యంకుడు కావడంతో ఆయన గెలుపు కోసం ప్రచారం చేసేందుకు వస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5గంటలకు ఖమ్మం మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగే రోడ్ షో లో పాల్గొంటారన్నారు. అనంతరం రాత్రి 8గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్ లో జరిగే పుర ప్రముఖుల సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వెంకటేష్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వెంకటేష్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుని పై దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి...



కోరుట్ల మే 06 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిపై ఆదివారం దాడి చేసిన వారిని శిక్షించాలని కోరుతూ ప్రభుత్వ ఆసుపత్రి ముందు వైద్యులు ఆసుపత్రి సిబ్బంది నిరసన చేపట్టారు ఇందులో భాగంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి సిబ్బందిపై దాడికి పాల్పడడం సమంజసం కాదన్నారు అంతేకాకుండా ఆస్పత్రి ఫర్నిచర్ సైతం ధ్వంసం చేశారన్నారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చేపట్టిన నిరసనకు రాష్ట్ర ప్రభుత్వ గెజిటెడ్ డాక్టర్స్ అసోసియేషన్ టిజిజిడిఏ సభ్యులు సంఘీభావం తెలిపారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సందర్భంగా నిరసనలు తెలిపారు

ఐఎంఏ సభ్యుల సంఘీభావం...

కోరుట్ల పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం ఫర్నిచర్స్ ధ్వంసం చేసి సిబ్బందిపై జరిగిన దాడికి ప్రభుత్వ వైద్యాధికారులు చేపట్టిన నిరసనకు రాష్ట్ర హెచ్ఆర్డిఏ కౌన్సిల్ స్థానిక ఐఎంఏ సభ్యులు సోమవారం సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని పట్టుకుని వెంటనే శిక్షించాలన్నారు లేని పక్షంలో ఐఎంఏ తరపున నిరసనలు ఉధృతం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఐఎంఎ సభ్యులు పాల్గొన్నారు

## తన చిన్ననాటి గురువు రమణయ్య గారి ఆశీస్సులు పొందిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



జగిత్యాల మే 6( వుదయం ప్రతినిధి):బస్సు యాత్రలో భాగంగా జగిత్యాలలో బస చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, స్థానికంగా నివాసం ఉంటున్న తన చిన్న నాటి గురువు ప్రముఖ కవి జైశెట్టి రమణయ్య గారి వద్దకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు.

వయోభారంతో అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న వారిని కేసీఆర్ పరామర్శించారు.

ఈ సందర్భంగా తాను ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో సిద్దిపేట జూనియర్ కాలేజీలో హిస్టరీ లెక్చరర్ గా తనకు చరిత్ర పాఠాలు నేర్పిన నాటి జ్ఞాపకాలను కేసీఆర్ నెమరు వేసుకున్నారు. ఇంతింతై వటుడింతయై అన్నట్టుగా ఎదిగిన తన ప్రియ శిష్యుణ్ణి చూసిన గురువు రమణయ్య గారు ఎంతగానో సంబురపడ్డారు.

తెలంగాణ ప్రజల పట్ల ఆనాటి నుంచి కేసీఆర్ కున్న శ్రద్ధను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. సిద్దిపేట జిల్లా కావాలని 30 ఏండ్ల కిందనే కేసీఆర్ నాటి కేంద్ర మంత్రికి వినతిని అందించిన విషయాన్ని గురువు రమణయ్య గుర్తు చేశారు.

ప్రజలను చైతన్యం చేసి ఉద్యమానికి నాయకత్వం వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత నీదేనని తన శిష్యుడు కేసీఆర్ ను కొనియాడారు

సాధించిన రాష్ట్రాన్ని అనతి కాలంలోనే అభివృద్ధి చేసి తెలంగాణ ఔన్నత్యాన్ని దేశంలో నిలిపావని మెచ్చుకున్నారు.

కష్టాలను నష్టాలను సుఖాలను బాధలను జయాలను అపజయాలను సమ స్థితిలో స్వీకరించడం కేసీఆర్ కు చిన్ననాటి నుండీ అలవాటేనని అదే ఆయన విజయాలకు మూలమని, అదే స్థిత ప్రజ్ఞతను కొనసాగిస్తూ భవిష్యత్తులో విజయాలు సాధిస్తూ తెలంగాణ ప్రజల కన్నీళ్లు తూడ్చడంలో ముందుండాలని, తెలంగాణ ప్రజల సంక్షేమానికి ఇంకా చాలా చేయాల్సి ఉన్నదని తన శిష్యునికి రమణయ్య ఉద్బోధించారు. తనను పరామర్శించడానికి వచ్చిన శిష్యుడు కేసీఆర్ తో పావుగంట పాటు ఇష్టాగోష్టి కొనసాగించారు.

అనంతరం గురువు వద్ద మరోసారి ఆశీర్వాదం వీడ్కోలు తీసుకుని తన పదమూడో రోజు బస్సు యాత్రను కొనసాగించేందుకు బస్సుయాత్ర నిజామాబాద్ దిశగా కేసీఆర్ ముందుకు కదిలారు.

## తన చిన్ననాటి గురువు రమణయ్య ఆశీస్సులు పొందిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్...



జగిత్యాల మే 06 (వుదయం ప్రతినిధి) పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేపట్టిన బస్సు యాత్రలో భాగంగా ఆదివారం రాత్రి జగిత్యాలలో బస చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్థానికంగా నివాసం ఉంటున్న తన చిన్న నాటి గురువు ప్రముఖ కవి జైశెట్టి రమణయ్య వద్దకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు వయోభారంతో అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న వారిని కేసీఆర్ పరామర్శించారు ఈ సందర్భంగా తాను ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో సిద్దిపేట జూనియర్ కాలేజీలో హిస్టరీ లెక్చరర్ గా తనకు చరిత్ర పాఠాలు నేర్పిన నాటి జ్ఞాపకాలను కేసీఆర్ నెమరు వేసుకున్నారు ఇంతింతై వటుడింతయై అన్నట్టుగా ఎదిగిన తన ప్రియ శిష్యుణ్ణి చూసిన గురువు రమణయ్య ఎంతగానో సంబరపడ్డారు తెలంగాణ ప్రజల పట్ల ఆనాటి నుంచి కేసీఆర్ కున్న శ్రద్ధను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు సిద్దిపేట జిల్లా కావాలని 30 ఏండ్ల కిందనే కేసీఆర్ ఆనాటి కేంద్ర మంత్రికి వినతిని అందించిన విషయాన్ని గురువు రమణయ్య గుర్తు చేశారు ప్రజలను చైతన్యం చేసి ఉద్యమానికి నాయకత్వం వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత నీదేనని తన శిష్యుడు కేసీఆర్ ను కొనియాడారు సాధించిన రాష్ట్రాన్ని అనతి కాలంలోనే అభివృద్ధి చేసి తెలంగాణ ఔన్నత్యాన్ని దేశంలో నిలిపావని మెచ్చుకున్నారు కష్టాలను నష్టాలను సుఖాలను బాధలను జయాలను అపజయాలను సమ స్థితిలో స్వీకరించడం కేసీఆర్ కు చిన్ననాటి నుండీ అలవాటేనని అదే ఆయన విజయాలకు మూలమని అదే స్థిత ప్రజ్ఞతను కొనసాగిస్తూ భవిష్యత్తులో విజయాలు సాధిస్తూ తెలంగాణ ప్రజల కన్నీళ్లు తూడ్చడంలో ముందుండాలని తెలంగాణ ప్రజల సంక్షేమానికి ఇంకా చాలా చేయాల్సి ఉన్నదని తన శిష్యునికి రమణయ్య ఉద్బోధించారు తనను పరామర్శించడానికి వచ్చిన శిష్యుడు కేసీఆర్ తో పావుగంట పాటు ఇష్టాగోష్టి కొనసాగించారు అనంతరం గురువు వద్ద మరోసారి ఆశీర్వాదం వీడ్కోలు తీసుకుని తన పదమూడో రోజు బస్సు యాత్రను కొనసాగించేందుకు కేసీఆర్ ముందుకు కదిలారు బస్సుయాత్ర నిజామాబాద్ దిశగా కొనసాగుతోంది

ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ ఎల్ రమణ జగిత్యాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంతా సురేష్ ఎంపీ సంతోష్ కుమార్ మాజీమంత్రి బాల్కొండ నియోజకవర్గం శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు జైశెట్టి రమణయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్...

: 21వ డివిజన్ అధ్యక్షులు ఎండీ జహంగీర్



కుత్బుల్లాపూర్, మే 6,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ కార్పొరేటర్ కాసాని శిరీష ముదిరాజ్ ఆదేశానుసారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎండీ జహంగీర్ ఆధ్వర్యంలో 21డివిజన్ లో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ నాయకులు,

కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ జహంగీర్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో షాది ముబారక్, లక్ష రూపాయల ఆర్థిక సహాయం, వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్, విదేశీ విద్య వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత బిఆర్ఎస్ దని

సంక్షేమ పథకాలతో ముస్లిం మైనారిటీ సోదరుల అభ్యున్నతి, సంక్షేమం కోసం పనిచేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జలగం చంద్రయ్య, రామ్ నర్సయ్య, మహిళా నాయకులు డాక్టర్ పద్మావతి, లక్ష్మి, భారతి, వాణి, లక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ తీగలు తగిలి పాడి గేదెలు, మేక మృతి



యాదాద్రి భువనగిరి / గుండాల మే 06 వుదయం ప్రతినిధి : గుండాల మండలంలోని పెద్దపడిశాల, పాచిల్ల గ్రామాలలో రాత్రి విచిన గాలి దుమారానికి గ్రామాల్లోని సమీపంలో విద్యుత్ సబ్స్టేషన్ నుండి ట్రాన్స్ఫరానికి విద్యుత్ సరఫరా అయ్యే మెయిల్ లైన్ వైరు కింద తెగిపడి ఉండగా అటువైపుగా మేత కోసం వెళ్ళిన రెండు పాడి గేదెలకు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాయి రైతు తెలిపిన వివరాల ప్రకారం రైతు నత్తి కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం దాదాపు రెండు లక్షల విలువగల రెండు పాడి గేదలు మృతి చెందినట్లు తెలిపారు నా జీవనోపాధిగా ఈ పాడి గేదెలే నా కుటుంబాన్ని పోషిస్తున్నాయి ప్రభుత్వ వెంటనే స్పందించి నాకు నష్టపరిహారం అందే విధంగా కృషి చేయాలని అన్నారు. పాచిల్ల గ్రామానికి చెందిన కంబాల కుమార్ ట్రాన్స్ఫర్ సమీపంలో గొర్రెలు మేకలు మేపుతుండగా విద్యుత్తు తీగలు తగిలి అక్కడ మృతి చెందినట్లు రైతు తెలిపాడు.

## రాజ్యాంగం రద్దుకు బీజేపీ కుట్ర

డీసీసీ ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్



లక్షెట్టిపేట మే 6 (వుదయం విలేఖరి ):-మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే రాజ్యాంగంతో పాటు ఎన్నికలు, రిజర్వేషన్లు కూడా రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తున్నందున ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో అయన స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వల పుణ్యమా అని రాష్ట్రంలో, దేశంలో విద్య, ఉపాధి అవకాశాలు సన్నగిల్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం, ఆకలి సూచిల్లో భారత్ మరింత దిగజారిందన్నారు. వివిధ వర్గాల మధ్య ఘర్షణలు లేపి లబ్ది పొందాలనే బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు. దేశం అభివృద్ధి చెందాలన్న, ప్రజల హక్కులు, సమానత్వం రావాలన్న కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. అందుకే కాంగ్రెసు అభ్యర్థి గడ్డం వంశికృష్ణకు ఓటు వేసి భారీ మెజారిటీతో

గెలిపించాలని ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షుడు ఎండి అరిఫ్, గుత్తికొండ శ్రీధర్, అమీర్, ఉత్తూరి రవీందర్, కొత్త వెంకటేశ్వర్లు, హాజీ, చిన్న రమేష్,నవాబ్, చంద్రమౌళి, వెంకటస్వామి గౌడ్, బొప్పు సతీష్, మూల కిషన్, బాణాల రమేష్, మాడిశెట్టి శ్రీకర్, హాఫీజ్, కత్తెరపాక రాకేష్, మినుముల శాంతికుమార్, మేడి లక్ష్మన్ తదితరులుపాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ను గెలిపిద్దాం అభివృద్ధిని కొనసాగిద్దాం...

: బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్



కుత్బుల్లాపూర్, మే 6,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 33వ డివిజన్ లో ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులతో కలిసి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, అసోసియేషన్ సభ్యులు, మహిళా నాయకులు, బతుకమ్మ టీమ్, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## శరీరంలో కొవ్వు కరిగించి, బరువు తగ్గడానికి నిద్రపోయే ముందు తీసుకోవల్సిన 10 డ్రింక్స్



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ప్రతిరోజు వ్యాయామశాలకు వెళ్లడం, కఠినమైన వ్యాయామాలను పాటించటమే కాకుండా ఇంకా చాలా రకాలుగా – ఖచ్చితమైన శరీరాకృతిని పొందడానికి మీరు చాలా కష్టపడుతున్నారు. కానీ మీరు నిద్రపోయే ముందు కేవలం ఇంట్లో తయారుచేసుకోగలిగే కొన్ని పానీయాల ద్వారా మీ శరీరంలో ఉన్న అదనపు కొవ్వును కరిగించుకోవచ్చని మీకు తెలుసా?'పానీయాలు' అనే మాటను అనడం ద్వారా, మనలో చాలామంది మార్కెట్లో తక్షణమే లభించే శరీర బరువును తగ్గించే ఔషధాల గురించి ఆలోచిస్తారు.ఔషధాల ఉత్పత్తి దారులు ఎటువంటి ప్రతికూల ప్రభావాన్ని కలిగి లేదన్న హామీతో, చాలా ఆకర్షణీయవంతమైన ప్యాకెట్లను కలిగివున్నప్పటికీ, ఇటువంటి పానీయాలు మీ శరీరంలోని ప్రధాన హార్మోన్ల మార్పులకు అవకాశంగా మారగలవు.కాబట్టి సహజమైన నివారణ పద్ధతులనే ప ఎంచుకోవడం చాలా ఉత్తమమైనది. సహజమైన పానీయాలు మీ శరీరం నుండి కొవ్వును కోల్పోవటానికి సహాయ పడటమే కాకుండా, ఇవి కూడా కొన్ని ముఖ్యమైన విటమిన్లు మరియు పోషకాలను కలిగి ఉంటాయి, ఇవి శరీరంలో ప్రవేశించిన తర్వాత శరీరంలోని లోపాలను భర్తీ చేయడంలో ఇది ప్రయోజనకారిగా ఉంటుంది.కాబట్టి ఈ పానీయాలు బహుళ ప్రయోజనాల విలువను కలిగి ఉండటమే కాకుండా, ఖచ్చితమైన శరీర ఆకృతిని మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి.మనం ఇప్పుడు, నిద్రపోయేవేళలో ఏ పానీయాలు ఆరోగ్యపరంగా మనకు ఉపయోగపడతాయో అనే వాటిని చూద్దాము.శరీరంలో కొవ్వు కరిగించి, బరువు తగ్గడానికి నిద్రపోయే ముందు తీసుకోవల్సిన 10 డ్రింక్స్ 1. పాలు:పాలులో కాల్షియం, ప్రొటీన్, జింక్ మరియు విటమిన్–బి వంటి గొప్ప వనరులను కలిగి ఉంది. అయితే, ఇలాంటి పోషకాహార విలువలను కలిగి ఉన్న పాలను రుచి లేని కారణంగా మనలో చాలామంది పాలను త్రాగటం మానేస్తారు. మరి కొందరు వ్యక్తులు పాలు తాగటం వల్ల బరువు పెరుగుతున్న అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. అయితే, ఇటీవల చేపట్టిన అధ్యయనాలు మాత్రం వాటన్నింటిని వ్యతిరేకంగా చూపుతున్నాయి. పాలులో కలిగి ఉన్న పెప్టైడ్ జజ (ఖజజ) – ఒక ఆకలి–పోరాట హార్మోన్, ఇది మీ కడుపు నిండి ఉన్నట్లుగా దీర్ఘకాలం వరకూ ఉంచుతుంది. కాబట్టి పాలను ప్రతిరోజూ రాత్రి వేళల్లో తీసుకోవడం వల్ల, మీకు ఆకస్మికంగా రాత్రివేళల్లో ఎదురయ్యే ఆకలి బాధలను తగ్గిస్తుంది మరియు జీవక్రియ రేటును వేగవంతం చేయడం ద్వారా బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. 2. ద్రాక్ష రసం :మనలో చాలామంది ఎక్కువగా ఇష్టపడే పండ్లలో – ద్రాక్ష ఒకటి. దానితో చేసిన పానీయము కూడా సమానమైన ఉత్తేజాన్ని కలగజేసే లక్షణాలను కలిగి ఉంటుంది మరియు మీ దినచర్యలో ద్రాక్ష రసాన్ని కలిగి ఉండటం వల్ల, ఇది మీ శరీరంలో ఉన్న అదనపు కొవ్వును కరిగించటంలో సహాయం చేస్తుంది. స్వచ్ఛమైన ద్రాక్ష రసంలో ఒక గ్లాసు అనామ్లజనకాలను కలిగివుంటాయి, ఇది శరీరంలో నిల్వ చేయబడిన తెల్ల కొవ్వును – గోధుమ రంగులోకి మారుస్తుంది, అలానే బరువు తగ్గించే ప్రక్రియను ప్రేరేపిస్తుంది. నిద్రపోతున్న సమయంలో ఆకస్మికంగా వచ్చే ధ్వనిని కూడా తగ్గిస్తుంది. 3. చమోమిలే టీ:ఈ టీ బరువును తగ్గించడానికి, రోగాల చికిత్సకు మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపయోగపడుతుంది. ఇది సహజమైన నిర్విషీకరణ లక్షణాలను కలిగి ఉన్నందున శరీరంలో ఉన్న విషాన్ని బయటకు నెట్టడానికి సహాయపడుతుంది మరియు శరీరం బరువును తగ్గించడంతోపాటు, ఉబ్బరము నుండి ఉపశమనాన్నిస్తుంది. చమోమిలే టీ – ఆకలిని తగ్గించడం ద్వారా రాత్రిపూట తీసుకునే రొట్టెలు మరియు ఐస్–క్రీం ను తినాలనే కోరికలను తగ్గిస్తుంది! పిండిన నిమ్మ రసంతో గాని (లేదా) చల్లబరిచిన రోజ్మేరీతో, వెచ్చగా (లేదా) చల్లగా ఉన్న నీటితో తీసుకోండి. బరువును ప్రేరేపించే తీపి పదార్థాలను తినటం మానుకోండి. 4. గ్రేప్ఫ్రూట్ (దబ్బపండు) జ్యూస్:నిద్రపోతున్నప్పుడు ఈ రసాన్ని గ్లాసు మోతాదులో తీసుకోవడం వల్ల ఆకలిని తగ్గించడంతోపాటు, క్యాలరీలను కూడా తగ్గిస్తుంది. ఈ ప్రక్రియలో, మీరు తరచుగా మీరు బరువు పెరుగుట వంటి ప్రధాన కారణముగా చెప్పే మీ ఆహార నియమాలపై ప్రత్యేక దృష్టిని ఉంచడంలో ఇది సహాయపడుతుంది. ఒక గ్రేప్ఫ్రూట్ లోనే 53 కేలరీలు మరియు 2 గ్రాముల ఫైబర్ను కలిగి ఉంటుంది, అందువల్ల మరుసటిరోజు ఉదయం వరకు మీ ఆకలిని నియంత్రించే సామర్థ్యమును కలిగి ఉంది. 5. సోయా ప్రోటీన్ షేక్:ఇది మొక్క ఆధారితమైన ప్రోటీన్ షేక్, మరియు ఇది గొప్ప పోషక పదార్థాలను కలిగి ఉన్న వనరుగా ఉంది. అంతేకాకుండా, నిద్రపోతున్నప్పుడు దీనిని వినియోగం వల్ల మీ ఆకలిని బాగా తగ్గిస్తుంది మరియు శరీరం యొక్క జీవక్రియ రేటును ప్రేరేపిస్తుంది. ఈ ప్రక్రియలో, శరీరంలో నిల్వ కాబడిన అదనపు కొవ్వును – బూడిద రంగులోని మారుస్తుంది, మరియు ఆ వ్యక్తి కోరుకునే శరీరాకృతిని పొందవచ్చు. 6. దోసకాయ నిమ్మకాయ అల్లంతో చేసిన రసం :బరువును తగ్గించే ప్రక్రియలో సహాయపడే అత్యంత ప్రభావవంతమైన పానీయాలలో ఒకటి, నిమ్మ + అల్లం + దోసకాయలతో చేసిన మిశ్రమం. ఈ మూడు పదార్థాలు మీ శరీర బరువును తగ్గించేదిగా మరియు మీ ఆకలిని అణచివేసే ఔషధంలా పనిచేస్తుంది.మీకు కావలసిందల్లా నిమ్మ రసం – 2 టేబుల్ స్పూన్లమరియు 1–2 అల్లం ముక్కలు (లేదా) 1 టేబుల్ స్పూన్ అల్లం పొడిదోసకాయ – 6 ముక్కలు.వీటన్నింటిని ఒక పాత్రలో బాగా కలపండి మరియు ఈ మిశ్రమాన్ని ప్రతిరోజూ నిద్రపోయే ముందు తీసుకోవడం వల్ల, సమాంతరంగా ఉండే పొట్టను పొందగలరు. 7. కలబంద (అలో–వెరా) రసం :పరిశోధన ప్రకారం, కలబంద రసము మనము తినే ఆహారాన్ని జీర్ణం చేయటంలో సహాయపడుతుంది మరియు జీవక్రియను పెంచుతుంది, ఇది శరీరంలో నిల్వ చేసిన అదనపు కొవ్వును విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. కలబంద (అలో–వెరా) లో అనామ్లజనకాలు, ఫైబర్, అమైనో ఆమ్లాలు, విటమిన్ ం, అ మరియు ఇ వంటి వాటికి గొప్ప వనరుగా ఉన్నది, మరియు శరీర బరువును తగ్గించడంలో సహాయపడేందుకు, తాపజనకమైన మరియు నిర్విషీకరణ లక్షణాలకు వ్యతిరేకిగా పనిచేస్తుంది. 8. గోరు వెచ్చని నీరు + తేనె :నిద్రపోతున్న సమయంలో తేనెతో కూడిన గోరువెచ్చని నీటిని త్రాగటం వల్ల కలిగి ప్రయోజనాలు ఏమిటంటే, మలవిసర్జనను తగ్గిస్తుంది, దోషరహిత చర్మమును, అలాగే మీ శరీర బరువును తగ్గించే ప్రక్రియలో సహాయపడతాయి. నీరు అనేది మనకు తెలిసి, శరీరంలో నుండి అదనపు విషాన్ని / వ్యర్థాలను బయటకు పంపించుట ద్వారా జీర్ణక్రియను మెరుగుపరచడంలో నిర్విషీకరణ ప్రభావమును కలిగి ఉన్నది. జీవక్రియను ప్రేరేపించటంలో, ఈ పానీయాన్ని వినియోగిస్తున్న వ్యక్తి యొక్క శరీరంలో నిల్వ చేయబడిన కొవ్వును స్వయంచాలకంగానే కరిగిస్తుంది. ఈ మిశ్రమ తయారీలో 300 మి.లీ గోరు వెచ్చగా ఉన్న నీటిలో ఒక స్పూన్ తేనెను బాగా కలపాలి. ఈ పానీయం యొక్క పూర్తి ప్రయోజనాలను పొందటం కోసం ప్రతిరోజు రాత్రి ఈ మిశ్రమాన్ని తాగాలి. 9. గోరు వెచ్చని నీరు + దాల్చిన చెక్క తేనె :గోరు వెచ్చని నీటితో – తేనెను కలిపి తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరికీ తెలుసు. దానితో పాటుగా చిటికెడు దాల్చిన చెక్కను కలిపి తీసుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలను చూడవచ్చు. తేనె, మనకు తెలిసినంతవరకు, మచ్చలేని చర్మంను మరియు శరీరం యొక్క జీవక్రియ–రేటు వేగాన్ని పెంచుతుంది. నీరు అనేది, శరీరంలో ఉన్న వ్యాసాలను బయటకు పంపించే ఏజెంట్గాను మరియు దాల్చినచెక్క అనేది, రక్తంలో గల చక్కెర స్థాయిని స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. రక్తంలో పెరిగిన చక్కెర స్థాయిలు – తరచుగా కొవ్వును నిల్వ చేసేదిగా ఉంటుంది. తేనెతో పాటు దాల్చినచెక్క జీర్ణవ్యవస్థలో సూక్ష్మ జీవులను చంపడంలో ప్రయోజనకారిగా ఉంటుంది, మరియు ఆకలని పుట్టించడంలో ఈ పానీయం అద్భుతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమం కోసం1 టేబుల్ స్పూన్ తేనెను, 1 టేబుల్ స్పూన్ దాల్చిన చెక్క పొడిని, గోరువెచ్చని నీళ్లతో కలిపి పడుకొనే ముందు తీసుకోవడం వల్ల చాలా ఉపయోగకారిగా పనిచేస్తుంది. 10. అల్లం + నిమ్మతో చేసిన టీ:నిమ్మకాయ మరియు అల్లం అనేవి మీ బరువును ఖచ్చితంగా తగ్గించే ప్రక్రియను ప్రారంభించడానికి ఉన్న ఒక అద్భుతమైన కలయిక. ఈ రెండు పదార్థాలు శరీరంలో ఉన్న అదనపు కొవ్వును మరియు వ్యర్థాలను తొలగిస్తుంది. కాబట్టి ఈ రెండింటినీ కలిపి ఉపయోగించడం వల్ల, తయారైన అల్లం–నిమ్మ–టీ ని మీరు పడుకునేముందు తీసుకోండి. ఈ టీ కోసం, మీరు ఒక కప్పు నీటిని మరగకాచి, అందులో తురిమిన అల్లమును వేయాలి. మంటను ఆపివేసిన తర్వాత, 5 నిముషాల పాటు దానిని చల్లార్చాలి. ఇప్పుడు అందులో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసాన్ని కలపాలి, బరువును తగ్గించుకోవడానికి ఈ టీ ను ప్రతిరోజు తాగుతూ ఉండాలి.

## షాహి పసంద



హైదరాబాద్ , (ఎ.ఎం.ఎస్): కావలసినవి: డక్ (బాతు)బ్రెస్ట్– అరకిలో, ఎర్ర ఉల్లిపాయలు, నువ్వులు – ఒక్కోటి 100 గ్రాముల చొప్పున, జీడిపప్పు– 150 గ్రాములు, పుదీనా– ఒక కట్ట, పెరుగు– 250 గ్రాములు, దేశీయ నెయ్యి– 300 గ్రాములు, అల్లం, వెల్లులి పేస్టు– ఒక్కో టేబుల్స్పూను చొప్పున, తెల్ల మిరియాలు, శొంఠి, గరంమసాలా పొడి, జీలకర్ర, ఆవాలు, ఎండుమిర్చి( కచ్చాపచ్చాగా చేసి)– ఒక్కో టీస్పూను చొప్పున, ఉప్పు–తగినంత, టొమాటోలు (సన్నగా తరిగి) –3, ఉల్లిగింజలు– ఒక టీస్పూను, క్రీమ్ చీజ్– అరకప్పు.అలంకరణకు: ఫైన్ గింజలు – 100 గ్రాములుతయారీ:డక్ బ్రెస్టును ముక్కలుగా కోయాలి.ఉల్లిపాయలు, జీడిపప్పు, పుదీనా, నువ్వులను ఉడికించి చల్లారిన తర్వాత పెరుగుతో కలిపి మెత్తగా గ్రైండ్ చేయాలి.కళాయిలో నెయ్యి వేడిచేయాలి. అందులో అల్లం, వెల్లుల్లి పేస్టు పచ్చి వాసన పోయే వరకు వేగించి, మిగతా మసాలాను కూడా కలపాలి.టొమాటోలు, పెరుగు కలిపి పేస్టులా చేయాలి.వీటన్నింటితోపాటు డక్ బ్రెస్ట్ ముక్కలను కూడా కళాయిలో వేసి ఆవిరి మీద పావుగంట ఉడికించాలి.చివరిగా చీజ్ క్రీమును కూడా అందులో వేయాలి. ఇది వేశాక మరీ ఎక్కువసేపు స్టవ్ మీద ఉంచకుండా దించేయాలి.

డక్ బ్రెస్ట్తో తయారైన షాహి పసంద మీద ఫైన్ గింజలు చల్లి రోటీతో తింటే ఎంతో బాగుంటుంది.

## ఆ సమయంలో చర్మ అందంగా..తాజాగా కనిపించాలంటే,ఈ చిట్కాలు పాటిస్తే సరిపోతుంది

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మహిళలు ప్రతి నెల ఎదుర్కొనే ఒక ఇబ్బందికరమైన, చిరాకు పెట్టే సమస్య పీరియడ్స్(రుతు సమస్య). ఈ సమయంలో చర్మం మరింత వరెస్ట్ గా తయారువుతుంది. మహిళల పీరియడ్స్ సమయంలో చర్మం మరింత సున్నితంగా మారుతుంది. పీరియడ్స్ మొదలవడానికి ముందు శరీరంలో హార్మోనులు చాలా ఎక్కువగా మార్పులు రావడం వల్ల, నూనె గ్రంథుల మీద ఎక్కువగా ప్రభావం చూపుతుంది. అధికంగా నూనె ఉత్పత్తి కావడం వల్ల చర్మ రంధ్రాలు మూసుకుపోవడం జరుగుతుంది.మొటిమలు ఏర్పడటానికి కారణం అయ్యే బ్యాక్టీరియాకు ఇది ఒక పెద్ద కారణం అవుతుంది . అందువల్ల బ్యూటిఫుల్ స్కిన్ టిప్స్ ను అనుసరించడం చాలా అవసరం. ముఖ్యంగా పీరియడ్స్ సమయంలో స్కిన్ కేర్ చాలా అవసరం అవుతుంది.మహిళల్లో గడిచే 14 రోజుల సైకిల్లో, ఈస్ట్రోజెన్ లెవల్స్ చాలా తక్కువగా ఉంటాయి. అంతే కాదు ఆండ్రోజన్ లెవల్స్ ఎక్కువగా ఉంటాయి . ఇది ఆయిల్ గ్లాండ్స్ యాక్టివ్ గా ఉన్నప్పుడు, చర్మంలో ఆయిల్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది . పీరియడ్స్ సమయంలో మొటిమలు ఏర్పడుటకు బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ప్రధాణ కారణం అవుతుంది.కొంత మంది మహిళల్లో ఇలా మొటిమలు ఏర్పడటం కూడా పీరియడ్స్ కు సంకేతంగా సూచిస్తుంది. ఈ సమస్యను నివారించడం కోసం, మనం తరచూ వాటిని తొలగించుకోవడానికి ప్రయత్నించాలి . ఇది బ్యూటిఫుల్ స్కిన్ టిప్ కాకపోయినా, అలా చేయడానికి ప్రధాణ కారణం, ముందుముందు చర్మం మీద పర్మనెంట్ మార్క్ ఏర్పడకుండా చూస్తుంది.ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మొటిమల ఏర్పడుటకు కారణం అయ్యే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ను నివారించవచ్చు. మరి పీరియడ్స్ సమయంలో సున్నితమైన చర్మంను కాపాడుకోవడానికి కొన్ని సున్నితమైన స్కిన్ కేర్ టిప్స్ ఈ క్రింది విధంగా ఉన్నాయి. అవేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం..ఆ సమయంలో చర్మ అందంగా..తాజాగా కనిపించాలంటే: సింపుల్ టిప్స్ 1. స్కిన్ మసాజ్ :చర్మంలో బ్లడ్ సర్కులేషన్ పెరగడానికి స్కిన్ మసాజ్ బాగా ఉపయోగపడుతుంది. ప్రీ మెనుస్ట్రువల్ సైకిల్, మూడ్ తరచూ మారుతుంటుంది మరియు ఎక్కువగా ఒత్తిడికి గురి అవుతుంటారు . ఇది చర్మం మీద ప్రభావం చూపి, మరింత డల్ గా కనబడేలా చేస్తుంది . స్కిన్ మసాజ్ చేయడం వల్ల ఒత్తిడితో పాటు చర్మంలో డ్రైనెస్, డల్ నెస్ తగ్గించుకోవచ్చు. ఆలివ్ ఆయిల్ తో స్కిన్ మసాజ్ ను రోజూ చేస్తుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. 2. ఎక్స్ ఫ్లోయేషన్ తప్పనిసరిబ్లాక్ అయిన చర్మ రంధ్రాలు, పీరియడ్స్ సమయంలో బ్రేక్ అవుట్స్ కు దారితీస్తాయి. ఇది నివారించడానికి చర్మం ఎక్స్ ఫ్లోయేట్ సహాయపడుతుంది, ముఖ్యంగా పీరియడ్స్ సమయంలో చర్మ రంధ్రాలను శుభ్రం చేసి, మలినాలను తొలగించడంలో ఎక్స్ ఫ్లోయేషన్ సహాయపడుతుంది. అందుకోసం మార్కెట్లో మన్నికైన స్క్రబ్ ను ఉపయోగించడం లేదా ఇంట్లో స్వయంగా ఓట్ మీల్, లెమన్ జ్యూస్ , షుగర్ వంటి వాటితో స్క్రబ్ తయారుచేసుకుని ఉపయోగించుకోవడం మంచిది. 3. చర్మం నిరంతర హైడ్రేషన్ లో ఉండేలా చూసుకోవాలిపీరియడ్స్ సమయంలో చాలా మంది మహిళలల్లో చర్మం డీహైడ్రేషన్ కు గురి అయ్యి, డల్ గా కనబడుతుంది. ఇటువంటి చర్మ సమస్యలను నివారించడానికి ఎక్కువ నీళ్ళు తాగాలి. స్కిన్ టోనర్ ఉపయోగించాలి. దాంతో చర్మానికి ఎక్కువ హైడ్రేషన్ అందుతుంది. 4. చర్మం పట్ల ఎక్స్ ట్రా కేర్ తీసుకోవడం చాలా అవసరంపీరియడ్స్ సమయంలో మీ చర్మం మరింత సున్నితంగా మారుతుంది. దాంత మీ చర్మం రాషెస్ కు మరియు ఇన్ఫెక్షకు కారణం అవుతుంది. ఈ సమస్యను నివారించుకోవడానికి చర్మంను ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవడం, ఎక్స్ ఫ్లోయేట్ చేసుకోవడం చాలా అవసరం. 5. బ్యూటీ ఉ



త్పత్తుల ఎన్నికపీరియడ్స్ సమయంలో కొన్ని రకాల బ్యూటీ ప్రొడక్ట్స్ మొటిమలకు దారితీస్తుంది. వాస్తవానికి కొన్ని బ్యూటీ ప్రొడక్ట్స్ ఎక్కువ మేలు చేయడం కంటే హానే ఎక్కువ చేస్తాయి, కాబట్టి, చర్మానికి హాని కలిగించేవి స్థాయికి మంచి ఓవర్ గా చేయకూడదు, లేదా ఉపయోగించుకోకూడదు. 6. ఫేషియల్ మాస్క్ఫేషియల్ మాస్క్ లు చర్మంను స్మూత్ గా మార్చుతాయి. అందుకోసం బ్యూటీ స్టోర్ లో ఎంపిక చేసుకున్న ఫేషియల్ మాస్క్ లేదా ఇంట్లో స్వయంగా తయారుచేసుకునే ఫేషియల్ మాస్క్ ను ఉపయోగించుకోవచ్చు. అందుకోసం కీరదోసకాయ, అలోవెర వంటివి ఎంపిక చేసుకోవచ్చు. అటువంటి ఫేషియల్ మాస్క్ లు మీ చర్మంను కాంతివంతంగా మార్చుతుంది. 7. ఓవర్ నైట్ ట్రీట్మెంట్మీరు ఎప్పుడైతే నిద్రపోతారు, అప్పుడు స్కిన్ సెల్స్ మరింత చురుకుగా పనిచేసి, ఉత్ప్రేరితం అవుతాయి, ఈ ప్రొసెస్ లో చర్మం కాంతి వంతంగా మారుతుంది. అందువల్ల రాత్రుల్లో స్కిన్ కోసం చేసే వేరే ఏ ట్రీట్మెంట్ అయినా సూపర్ బెనిఫిషియల్ గా పనిచేస్తాయి. రాత్రి నిద్రించడానికి ముందు ఓవర్ నైట్ క్రీమ్ ను అప్లై చేయడం లేదా రోజ్ వాటర్ ను అప్లై చేయడం మంచిది. ఈ రకమైన ట్రీట్మెంట్ గ్లోయింగ్ స్కిన్ అందిస్తుంది. 8. లైట్ మేకప్పీరియడ్స్ సమయంలో చర్మం చాలా సున్నితంగా మారుతుంది. కొన్ని సందర్భాల్లో ఇవి కాస్మోటిక్ ప్రొడక్ట్స్ కు రియాక్ట్ అవుతాయి. దాంతో ఎండకు మొటిమలు ఏర్పడుతాయి, కాబట్టి, చర్మం మీద నేరుగా సూర్య కిరణాలు పడకుండా లైట్ మేకప్ వేసుకోవడం మంచిది.

## షాకింగ్ శరీర బరువును తగ్గించే నెయ్యి !

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ప్రస్తుతం ఆరోగ్యం గురించిన అవగాహన ప్రతి వ్యక్తిలోనూ బాగా పెరిగిపోతూ ఉండటంతో మనం తీసుకునే ఆహార పదార్థాల విషయంలో కూడ అనేక జాగ్రత్తలు తీసుకోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మన శరీర బరువు పెరగాలన్నా తగ్గాలన్నా ఆహారం అనేది కీలక పాత్ర పోషిస్తుంది అని ప్రముఖ న్యూట్రీషియన్లు మరియు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. దీనితో ఆహారం నుండి విచ్ఛిన్నం కాబడే కొవ్వు మన శరీరంలో రోజురోజుకు పెరిగిపోతే




ఆరోగ్యపరంగా అనేక సమస్యలకు దారితీసే పరిస్థితులు ఏర్పడతాయి.మన శరీర బరువు పెరిగిపోతే ఆకారణం వల్ల కారణంగా కీళ్ల నొప్పి అలసట జీర్ణ సమస్యలు అధిక కొలెస్ట్రాల్ అధిక రక్తపోటు గుండె జబ్బులు కాలేయ వ్యాధులు వంటి అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడే పరిస్థితులు ఏర్పడతాయి. ఈ ప్రమాదాల వల్ల చాలామంది కొవ్వును అధికంగా కలిగిన ఆహార పదార్థాలను తినడం మానేస్తున్నారు. ముఖ్యంగా జంక్ ఫుడ్స్ వేయించిన వేపుళ్ళు తెల్లని బియ్యం, బంగాళాదుంప మొదలైన కొన్ని రకాల కూరగాయలతో పాటుగా నెయ్యిని కూడా దూరంగా ఉంచమని ఇప్పటి వరకు చాలామంది డాక్టర్లు చెపుతూ వచ్చారు.అయితే ఈమధ్య కొన్ని పాశ్చాత్య దేశాలలో జరిగిన పరిశోధనలలో మన రోజువారి భోజనంలో కొద్దిపాటి నెయ్యను జోడించడం వల్ల మన శరీర బరువు క్షీణించే ప్రక్రియను వేగవంతం అవుతుందని లేటెస్ట్ అధ్యనాలు తెలియచేస్తున్నాయి. లేటెస్ట్ పరిశోధనా అధ్యయనాల నెయ్యిను తక్కువ పరిమాణంలో దాని స్వంత రూపంలోనే స్వచ్ఛమైన నెయ్యిగానే తీసుకున్నట్లయితే మన శరీర బరువు తగ్గించే ప్రక్రియను మరింత వేగంగా చేయటానికి సహాయపడుతుంది అని కొందరు పాశ్చత్య వైద్యులు చెపుతున్నారు.అయితే నెయ్యితో చెయ్యబడిన తీపి పదార్థాలను మరియు ఇతర అధిక కేలరీలు గల ఆహారాలను తీసుకుంటే శరీర బరువు పెరగడంఖాయం అని అంటున్నారు.స్వచ్ఛమైన నెయ్యిని కేవలం ఒక టీ స్పూన్ మోతాదులో తీసుకోవడం వల్ల మన జీవక్రియను పెంచవచ్చు. నెయ్యిలో, ఒమేగా–3 కొవ్వు ఆమ్లాలు మరియు అమైనో ఆమ్లాల వంటివి మన జీవక్రియ రేటును మెరుగుపర్చడానికి సహాయపడతాయి తద్వారా కొవ్వు కణాలు వేగవంతంగా శక్తిగా మారటంలో సహాయపడతాయి.కాబట్టి ప్రతిరోజు మీ భోజనంలో స్వచ్ఛమైన నెయ్యిని ఒక టీ స్పూను మోతాదులో జోడించడం వల్ల వేగంగా బరువు తగ్గటంలో సహాయపడుతుంది అదేవిధంగా మన మానసిక శక్తిని రోగనిరోధక శక్తిని పెంచుకోవడంలో ఈ నెయ్యి ఎంతగానో సహాయపడుతుందని లేటెస్ట్ అధ్యయనాలు తెలియచేస్తున్నాయి.

## ఈ శీతాకాలంలో మీ పాదాలను ఎలా సంరక్షించుకుంటారు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): ఈ శీతాకాలంలో, మీ చర్మంపై అదనపు శ్రద్ధ తీసుకోవాలి అనుకోవడం చాలా ముఖ్యం. ఈ కాలంలో ఉండే కష్టమైనా వాతావరణ పరిస్థితులకి మీ చర్మ ఆరోగ్యం, ఆకృతి సమస్య లాంటివి. అయితే, పాదాల రక్షణ పట్ల శ్రద్ధ తీసుకోవడం మర్చిపోవేవాళ్ళు చాలా మంది ఉన్నారు. దాని ఫలితంగా, చివరికి పాదాలు పగిలి, పొడిబారినట్లు కనిపిస్తాయి. గాలి అలాగే వాతావరణంలో మార్పు వల్ల చర్మంపై ఉండాల్సిన సహజమైన తేమ తగ్గిపోయి చర్మం పొడిగా, రఫ్ గా కనిపిస్తుంది.అలా జరగడాన్ని ఆపాలి అంటే, అతను/ఆమె వారి పాదాలపై ఉన్న చర్మం పై తగిన శ్రద్ధ తీసుకోవాలి. శీతాకాలంలో పాదాలను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి సహాయపడే మార్గాల జాబితాలను బోల్డ్ స్కై వారు ఒకచోటికి చేర్చారు. ఈ చిట్కాలు మీ చర్మంపై అద్భుతంగా పనిచేస్తాయి, పగుళ్ళు, ఆనేల వంటి కనిపించని సమస్యలకు కారణమయ్యే చర్మంపై మృతకణాలు కనిపించకుండా పోతాయి.కాబట్టి, మీ దైనందిన చర్మ సంరక్షణ లో ఈ చిట్కాలను అనుసరిస్తే ఈ శీతాకాలాన్ని తేలిక చేసి, మీ పాదాలు మృదువుగా, సున్నితంగా ఉండడానికి సహాయపడతాయి.శీతాకాలంలో ప్రతిరోజూ మీ పాదాలను మాయిశ్చరైజ్ చేయడం చాలా ముఖ్యం. ఇది మీ పాదంపై ఉన్న చర్మాన్ని సున్నితంగా చేయడమే కాకుండా పొడిబార కుండా కూడా చేస్తుంది. రోజుకు ఒకసారి, మీ రెండు పాదాలకు మాయిశ్చరైజర్ ని రాసినట్లయితే ఆ ప్రదేశం లోని చర్మం మృదువుగా, సున్నితంగా ఉండడానికి సహాయపడుతుంది.డెడ్ స్కిన్ సెల్స్ ని తొలగించడానికి ఎక్స్ఫోలియేషన్ చాలా అవసరం, మీ చర్మం పై మలినాలు సేకరించడంవల్ల వివిధ రకాల సమస్యలు వస్తాయి. మీరు ఏదైనా స్టోర్ నుండి ఫుట్ స్క్రబ్ తెచ్చుకోండి లేదా సహజ పదార్థాలను ఉపయోగించి మీ స్వంతంగా స్క్రబ్ ని తయారుచేసుకోండి.పాదాల సంరక్షణకు ప్యూమిక్ స్టోన్ చాలా ఉపయోగకరమైన వస్తువు. శీతాకాలంలో ఈ స్టోన్ తో మీ పాదం పై సున్నితంగా రుద్దడం ద్వారా పగుళ్ళు, ఆనెలు వంటి వాటిని నిరోధించవచ్చు. వారంలో, 3–4 సార్లు ఈ స్టోన్ ని ఉపయోగిస్తే మీ పాదంపై ఉన్న చర్మం సున్నితంగా అయి, సమస్యలు లేకుండా ఉంటుంది.సాక్స్ లు మీ పాదాలకు వెచ్చదనాన్ని ఇస్తాయి, కానీ శీతాకాలంలో అవి మీ పాదంపై ఉన్న చర్మానికి సంరక్షను ఇవ్వడం అనేది అత్యంత ముఖ్యమైనది, దీనివల్ల చర్మంపై; ఉన్న తేమ కూడా పోకుండా ఉంటుంది.మీ పాదాలపై మాయిశ్చరైజర్ ని మందంగా రాసిన తరువాత, ఒక జత సాక్స్ తో కప్పి ఉంచండి. ఈ కాలం మొత్తం, మంచి చర్మం కోసం ఈ మంచి చిట్కాను అనుసరించండి.మీ పాదాలపై ఉన్న చర్మాన్ని వేడి నీటితో చికిత్స చేయడం మీరు శీతాకాలంలో తప్పక అనుసరించాల్సిన మరో చిట్కా, గోరువెచ్చని నీటితో కడుక్కోవడం లేదా వేడి నీరు ఉన్న టబ్ లో మీ పాదాలను ఉంచండి. ఈ తేలికైన చిట్కాతో మీ పాదంపై ఉన్న చర్మాన్నిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోండి.మీ పాదాలను కొబ్బరి నూనెతో మసాజ్ చేయడం అనేది అద్భుతమైన మార్గం ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.రక్త ప్రసరణ బాగుంటేనే చర్మం మృదువుగా కనిపిస్తుంది. ఇలా మీరు రోజుకు 2–3 సార్లు చేస్తే మీ పాదాలు ఆర్ద్రంగా ఉంది, మృదువుగా ఉంటాయి.శీతాకాలంలో మీ పాదాలు పగుళ్ళు లేకుండా మృదువుగా ఉండాలి అంటే, మీ దైనందిన సౌందర్య కార్యక్రమంలో పాదాలను నానపెట్టడం అనేది ఒక ముఖ్యమైన భాగం. ఒక బకెట్ నిండా గోరువెచ్చని నీటిని తీసుకుని అందులో సహజ పదార్థాలను జోడించి మీ పాదాలను 10–15 నిమిషాల పాటు నానపెట్టి ఉంచితే, మీ ;చర్మంపై ఉన్న టాక్సిన్స్ తొలగిపోతాయి.

# దేశాభివృద్ధే రాజకీయాల లక్ష్యం

కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తాజాగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రయోజనాల కోసమే హిందూ, ముస్లిం వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. మతపరమైన ఉద్రిక్తతలు సృష్టించాలని చూస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీలో ఫైర్ లేదు కానీ, కాంగ్రెస్ మాత్రం నిప్పుతో చెలగాటం ఆడుతోందని దుయ్యబట్టారు. ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "హిందూ, ముస్లిం వర్గాల మధ్య చిచ్చు పెట్టి.. సామాజిక సామరస్యానికి భంగం కలిగించాలని కాంగ్రెస్ అనుకుంటోంది. ముస్లిం సమాజాన్ని ఆ పార్టీ కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తోంది. వారికి నేను ఓ సలహా ఇవ్వాలని అనుకుంటున్నా.. కేవలం ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం కోసం రాజకీయాలు చేయకూడదు. దేశాభివృద్ధే రాజకీయాల లక్ష్యం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ హిందూ–ముస్లిం కార్డ్‌ని ఉపయోగించాలని అనుకుంటోందని, ఆ పార్టీ



సైకోసిస్ భయాన్ని సృష్టించాలని చూస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. వాళ్లకు ఎలాంటి సమస్య లేదని.. కులం, మతం పేరుతో సమాజాన్ని విభజించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నారని చెప్పారు.

**ఈసీ కీలక ప్రకటన.. ఆ ఓటర్లకు మరో అవకాశం**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వారసత్వ పన్నును అమలు చేయాలని యోచిస్తోందని, ఒకవేళ అది అమల్లోకి వస్తే దేశంలో మాంద్యం ఏర్పడుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ స్కీమ్‌ని అర్జెంటీనా, వెనిజులా అమలు చేశాయని.. దాంతో అవి వినాశకరమైన పరిణామాలను ఎదుర్కొన్నాయని చెప్పారు. ఇది అమలైతే.. పెట్టుబడిదారులు భారత్‌పై విశ్వాసాన్ని కోల్పోతారన్నారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 370 సీట్లు పక్కాగా గెలుస్తుందని.. బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 400 సీట్ల మార్కును దాటుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తామిచ్చిన హామీలను తప్పకుండా అమలు చేసి తీరుతామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

# హిందూ - ముస్లిం వివాదంపైనే 'మోదీ రాజకీయం'

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్**



భోపాల్, మే 05: హిందూ – ముస్లిం వివాదంపై మోదీ రాజకీయ చరిత్ర ఆధారపడి ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ ఆరోపించారు. అయితే ఈ అంశం వల్ల ఎవరు ప్రయోజనం పొందుతున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలంటూ ఈ సందర్భంగా మోదీకి ఆయన సూచించారు. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌ఘర్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆయన బరిలో దిగారు. ఆ క్రమంలో రాజ్‌ఘర్ లోకసభ పరిధిలో ఆదివారం దిగ్విజయ్ సింగ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ అసలు సమస్యలు గాలికి వదిలి.. కులం, మతం ఆధారంగా ఓట్లు పొందేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు.

వారసత్వ పన్ను, ఓబీసీ రిజర్వేషన్ కోటా రద్దు చేసి.. వాటిని ముస్లింలకు కట్టబెట్టడం, చొరబాటుదారులకు సంపద పంపిణీ చేస్తుందంటూ కాంగ్రెస్ పార్టీపై బీజేపీ ఆరోపణలు గుప్పిస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే గుజరాత్ మోడల్ అభివృద్ధి దేశవ్యాప్తంగా చేస్తామంటూ బీజేపీ నేతలు చెబుతున్నారని విమర్శించారు. కానీ మానవాభివృద్ధి సూచిలో దేశంలోని టాప్ టెన్ రాష్ట్రాల్లో గుజరాత్ మాత్రం లేదని ఈ సందర్భంగా వారర దిగ్విజయ్ సింగ్ గుర్తు చేశారు. ఇక ఈవీఎంలపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు పట్ల దిగ్విజయ్ సింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల వేళ.. బీజేపీ స్లోగన్.. అబ్ కి బార్, 400 పార్ అంటూ ప్రచారం చేస్తుందన్నారు. అయితే బీజేపీ ముందుగా చెబుతున్న ప్రకారమే ఎన్నికల్లో సీట్లు గెలుచుకుంటుందని ఆయన ఆరోపించారు. అందుకు 2014, 2019 ఎన్నికల వేళ.. ఆ పార్టీ నేతలు ఎన్ని స్థానాల్లో విజయం సాధిస్తామో.. ఎన్నికల ముందే.. అంటే ఎన్నికల ప్రచారంలోనే ప్రకటించారని గుర్తు చేశారు. 2014 ఎన్నికల్లో 272 సీట్లు గెలుస్తామంటూ బీజేపీ.. తన ఎన్నికల ప్రచారంలో ప్రకటించిందన్నారు. ఆ ఎన్నికల్లో బీజేపీకి 284 సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. ఇక 2019లో 300 సీట్లలో విజయం సాధిస్తామంటూ ఇదే బీజేపీ వాళ్లు ప్రచారం చేశారని.. ఆ ఎన్నికల్లో 303 లోక్‌సభ స్థానాల్లో ఆ పార్టీ ఘన విజయం సాధించిందన్నారు. ఎన్నికల ప్రక్రియలో బీజేపీ విజయం వెనుక ఈవీఎంలు ఉన్నాయని నమ్ముతున్నారా? అంటే నమ్మవలసి ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈవీఎంల విషయంలో సుప్రీంకోర్టు దర్మాసనం ఇచ్చిన తీర్పు పట్ల దిగ్విజయ్ సింగ్తీవ్ర అసంతృప్తిని వెళ్లగక్కారు. ఇక మూడో దశ పోలింగ్.. అంటే మే 7వ తేదీన దిగ్విజయ్ సింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజ్‌ఘర్ లోక్‌సభ స్థానానికి పోలింగ్ జరగనుంది. ఎన్నికల్లో ఈవీఎంలను రద్దు చేసి.. ఆ స్థానంలో పాత పోలింగ్ విధానం అంటే.. బ్యాలెట్ పేపర్లు ఉంచాలంటూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం కింద పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్త్‌తో కూడిన దర్మాసనం తొసి పుచ్చింది. పాత బ్యాలెట్ పేపర్ల విధానం అమలు వల్ల పలు ఇబ్బందులు ఉన్నాయంటూ ఆ ధర్మాసనం పేర్కొంది. ఆ క్రమంలో సదరు పిటిషన్‌ను తొసి పుచ్చింది.

## రెచ్చిపోయిన ఇసుక మాఫియా.. ట్రాక్టర్‌తో తొక్కించి ఏఎస్ఐ హత్య



ఇసుక మాఫియా రోజురుజుకీ రెచ్చిపోతుంది. వారి రాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. అక్రమంగా ఇసుక తరలించి సొమ్ము చేసుకోవడం, ఎవరైనా అడ్డొస్తే ప్రాణాలు తీయడం అలవాటుగా మారింది. తాజాగా మధ్యప్రదేశ్‌లో షాదోల్ జిల్లాలో ఇసుక మాఫియా ఆగడాలకు మరో పోలీస్ అధికారి బలయ్యారు. అక్రమ మైనింగ్‌ను తనిఖీ చేసేందుకు వెళ్లిన పోలీస్ అధికారిని ట్రాక్టర్‌తో తొక్కి చంపేశారు. ఈ హేమమైన ఘటన మధ్యప్రదేశ్‌లోని షాడోల్‌లో చోటుచేసుకుంది. షాడోల్ అసిస్టెంట్ ఎస్సై మహేంద్ర బగ్రీ, ఇద్దరు కానిస్టేబుల్స్ ప్రసాద్ కానోజి, సంజరు దూబేలతో కలిసి శనివారం ఘటనా ప్రాంతానికి అక్రమ మైనింగ్ తనిఖీకి వెళ్లారు. ఈ సమయంలో వేగంగా వస్తున్న ఓ ఇసుక అక్రమ తరలింపు చేస్తున్న ట్రాక్టర్‌ను ఆపేందుకు యత్నించగా.. డ్రైవర్ దానిని ఆయనపై నుంచి పోనిచ్చాడు. ఆయనను తొక్కుకుంటూ వెళ్లడంతో తీవ్రంగా గాయపడిన మహేంద్ర బగ్రీ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఇద్దరు కానిస్టేబుళ్లు తృటిలో తప్పించుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఇసుక అక్రమ తరలింపులో ట్రాక్టర్ ఓనర్, ఆయన కుమారుడికి పాత్ర ఉన్నట్లు తేలింది. దాంతో ట్రాక్టర్ ఓనర్ కుమారుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న ట్రాక్టర్ ఓనర్ కోసం గాలిస్తున్నారు. ఇసుక అక్రమ తరలింపును అడ్డుకునేందుకు వెళ్లిన ఎస్సై మహేంద్ర బాగ్రీని ట్రాక్టర్‌తో తొక్కించి చంపేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# స్కూల్‌లో బెత్తం దెబ్బలు తిన్నా



**ఖాట్మాండ్:** పిల్లలను క్రమశిక్షణతో పెంచే క్రమంలో దండించడాన్ని ఈరోజుల్లో చాలా కఠిన పద్ధతిగా భావిస్తున్నారు. అయితే కొన్ని దశాబ్దాల కింద పాఠశాలల్లో అందరూ ఉపాధ్యాయుల చేతిలో బెత్తం దెబ్బలు తిన్నావారే. అటువంటి చిన్ననాటి సంఘటనను భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ స్వయంగా పంచుకున్నారు. చిన్నతనంలో తాను ఓ చిన్న తప్పుకు బెత్తం దెబ్బలు తిన్నానని తెలిపారు. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేపాల్ పర్యటనలో భాగంగా ఖాట్మాండ్‌లో నిర్వహించిన 'జువెనైల్ జస్టిస్' అనే అంశానికి సంబంధించిన ఓ సెమినార్‌లో పాల్గొని మాట్లాడారు. 'చిన్నారులతో మనం ప్రవర్తించే తీరు వారి మనసులో జీవితాంతం గుర్తుండిపోతుంది. నేను కూడా నా చిన్న తనంలో స్కూల్‌లో జరిగిన ఘటనను ఇప్పటికీ మర్చిపోలేదు. నా చేతులు బెత్తం దెబ్బలు తిన్న సమయంలో నేను ఏ నేరం చేయలేదు. క్రాఫ్ట్ నేర్చుకోవటంలో భాగంగా అసైన్‌మెంట్‌కు సరైన సూదిని తీసుకురాలేదు. దీంతో టీచర్‌తో బెత్తం దెబ్బలు తిన్నా. నా చెతులపై కొట్టవద్దని టీచర్‌ను బతిమాలాడాను. అయినా టీచర్ వినలేదు. బెత్తం దెబ్బ కారణంగా కుడి చేతికి అయిన చిన్న గాయం విషయాన్ని నా తల్లిదండ్రులకు పదిరోజుల పాటు చెప్పకుండా దాచిపెట్టాను. ఐదో తరగతిలో జరిగిన ఈ ఘటన సంబంధించి బెత్తం దెబ్బ భౌతికంగా అప్పుడే మానిపోయినప్పటికి దాని ప్రభావం నాపై చాలా పడింది. నేను ఏ పని చేసినా ఆ ఘటన గుర్తుకు వచ్చేది. చిన్నపిల్లల్లో ఇటువంటి ఘటనలు ప్రభవం వారి మనసుపై తీవ్రంగా ప్రభావం చూపుతాయి' అని జస్టిస్ డీవై చంద్రచూడ్ చెప్పారు.

# కారు కడగడంపై నిషేధం విధించిన ప్రభుత్వం



**డెహ్రాడున్ :** భవిష్యత్తులో యుద్ధాలు.. రాజ్యాలు కోసం... సంపదలు కోసం.. జరగవు.. నీటి కోసం జరుగుతాయంటూ భారత మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు దశాబ్దాల క్రితమే స్పష్టం చేశారు. చూడబోతే ఆయన వ్యాఖ్యలు భవిష్యత్తులో అక్షర సత్యాలయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికే బెంగళూరులో నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఒక్క నగరంలోనే కాదు.. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లోని వివిధ నగరాల్లో దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. ఆ క్రమంలో ఉత్తరఖండ్ రాష్ట్రం సైతం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటుంది. అదీకాక గత వేసవి కాలంలో ఎండలు విపరీతంగా మండిపోతున్నాయి. అలాగే వర్షాలు సైతం లేకుండా పోయాయి. మరోవైపు ఈ శీతాకాలంలో చాలా తక్కువ వర్షపాతం, హిమపాతం నమోదయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా కారులను నీటితో కడగడంపై నిషేధం విధించింది. శనివారం ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ దామి నేతృత్వంలో జిల్లా ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎం దామి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వర్క్ షాప్‌ల్లో కారులను డ్రై వాష్ చేయాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ నగరాల్లోని ప్రజలు నీటి కోసం తీవ్ర ఆగచాట్లు పడుతున్నారు. తీవ్ర నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెల్లడించారు. మరోవైపు నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు నీటికి అందించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ నాయకుడు ఎన్. కె. గుసైన్ డిమాండ్ చేశారు.

## మోదీ ఉన్నా, లేకున్నా దేశం ఉంటుంది



**ఇటావా :** కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు తమ కోసం, తమ పిల్లల భవిష్యత్ కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. మోదీ ఉన్నా, లేకున్నా దేశం ఉంటుందని అన్నారు. కానీ కాంగ్రెస్, ఎస్పీలు తమ భవిష్యత్, తమ పిల్లల భవిష్యత్‌పైనే దృష్టి సారిస్తాయని ఆరోపించారు. యూపీలోని ఇటావాలో ఆదివారం జరిగిన లోక్‌సభ ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడారు. పదేండ్ల పదవీకాలం తర్వాత మీ ఆశీస్సులు కోరేందుకు తాను మళ్లీ ఇక్కడకు వచ్చానని అన్నారు. తాను దేశం కోసం అహెూరాత్రులు శ్రమిస్తున్న తీరు ప్రజలు చూశారని, నిజాయితీతో మీకు సేవలందించడం తన ధర్మమని చెప్పారు. రాబోయే ఐదేండ్ల కోసం కాకుండా మరో పాతికేండ్ల ప్రగతి ప్రస్థానం దిశగా తాను పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇక రాహుల్ గాంధీలో పస లేదని, ఆ పార్టీ నేతలు ఓట్ల కోసం దేశంలో మత చిచ్చు రేపేందుకు ప్రయత్నిస్తున్నారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నేతలు హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెడుతున్నారని దుయ్యబటారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ కుయుక్తులు పన్నుతోందని ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. ముస్లింలను కాంగ్రెస్ కేవలం ఓటుబ్యాంక్‌గా పరిగణిస్తోందని దుయ్యబట్టారు. కేవలం ప్రభుత్వాలను ఏర్పాటు చేసేందుకే కాదు దేశాన్ని నిర్మించేందుకూ రాజకీయాలను సాధనంగా చేసుకోవచ్చని కాంగ్రెస్ పార్టీకి ఆయన హితవు పలికారు.

## కాంగ్రెస్‌కు భారీ షాక్ : బీజేపీలో చేరిన పార్టీ ఎమ్మెల్యే




లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న కొద్దీ కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతోంది. ఆ పార్టీ నుంచి పలువురు నేతలు ఇతర పార్టీల్లో చేరుతుండగా తాజాగా మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. లోక్‌సభ ఎన్నికల ముందు మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ ఎదురైంది. బినా కాంగ్రెస్ ఎమ్మెల్యే నిర్మలా సప్రే ఆదివారం మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ సమక్షంలో కాషాయ పార్టీలో చేరారు. పార్టీ ఎమ్మెల్యే బీజేపీలో చేరడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నైరాశ్యం అలుముకుంది. మధ్యప్రదేశ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం అనంతరం కాంగ్రెస్ నేతలు వరుసగా బీజేపీలో చేరుతుండటంతో రాష్ట్రంలో ఆ పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇక లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీ ఎమ్మెల్యే కాంగ్రెస్‌ను వీడటం ఆ పార్టీ అగ్రనేతలను కలవరపరుస్తోంది.

## బాలికపై అత్యాచారానికి యత్నం.. ఇద్దరు వ్యక్తులను కొట్టి చంపిన జనం



షిల్లాంగ్: ఒక బాలికపై అత్యాచారానికి ఇద్దరు వ్యక్తులు యత్నించారు. ఈ విషయం తెలుసుకున్న జనం వారిద్దరిని నిర్బంధించి కొట్టి చంపారు. గుంపు చెర నుంచి వారిని విడిపించేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. మేఘాలయలోని ఈస్టర్న్ వెస్ట్ ఖాసీ హిల్స్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం నోంగ్త్రిలీవ్ గ్రామంలోని ఒక ఇంట్లో ఒంటరిగా ఉన్న 17 ఏళ్ల బాలికపై ఇద్దరు వ్యక్తులు కత్తితో దాడి చేశారు. ఆమెను బెదిరించి లైంగిక దాడికి ప్రయత్నించారు. కాగా, ఆ బాలిక కేకలు వేయగా స్థానికులు అక్కడకు చేరుకున్నారు. బాలికపై అత్యాచారానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను పట్టుకుని సమీపంలోని కమ్యూనిటీ హాల్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ సుమారు 1500 మంది గుమిగూడారు. వారంతా కలిసి ఆ ఇద్దరు వ్యక్తులను కట్టేసి దారుణంగా కొట్టారు. మరోవైపు ఈ విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకున్నారు. జనం చెర నుంచి ఆ ఇద్దరు వ్యక్తులను రక్షించేందుకు ప్రయత్నించారు. అయితే వారిని అక్కడి నుంచి తీసుకెళ్లేందుకు పోలీసులను జనం అనుమతించలేదు. ఇంతలో ఒక గుంపు ఆ ఇద్దరు వ్యక్తులను మరోసారి చావకొట్టారు. చివరకు అచేతనంగా పడి ఉన్న వారిద్దరిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. అయితే వారు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. మృతులు ఇద్దరూ ఆ గ్రామంలో కార్మికులుగా పని చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెరోల్‌పై బయటకొచ్చిన మాజీ ఎమ్మెల్యే.. జేడీయూ అభ్యర్థికి మద్దతుగా మెగా రోడ్ షో



**పాట్నా:** ఒక కేసులో దోషిగా తేలి జైలు శిక్ష అనుభవిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెరోల్‌పై బయటకొచ్చారు. ఆయన అభిమానులు గ్రాండ్‌గా స్వాగతం పలికారు. అనంతరం ఆ నేత జేడీయూ అభ్యర్థికి మద్దతుగా మెగా రోడ్ షో నిర్వహించారు. బీహార్‌లో ఈ సంఘటన జరిగింది. 2020లో ఆర్జేడీ టికెట్‌పై అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన అనంత్ కుమార్ సింగ్‌ను ఆయుధాల కేసులో దోషిగా కోర్టు తేల్చింది. పదేళ్లు జైలు శిక్ష విధించింది. కాగా, జైలు శిక్ష అనుభవిస్తున్న అనంత్ సింగ్ అలియాస్ చోటా సర్కార్ 15 రోజుల పెరోల్‌పై ఆదివారం బయటకు వచ్చారు. దీంతో అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. భారీగా కాన్వాయ్ ఏర్పాటు చేయడంతోపాటు పూల వర్షం కురిపించారు. అనంతరం ముంగేర్ జేడీయూ అభ్యర్థి లాలన్ సింగ్‌కు మద్దతుగా బార్హ్ అసెంబ్లీ నియోజకవర్గంలో అనంత్ సింగ్ మెగా రోడ్ షో నిర్వహించారు. దీంతో ఆయన తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.